ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట	: 99854 38368
చిత్తూరు, పూతలపట్టు, గంగాధర నెల్లూరు	: 99854 10940
పలమనేరు, కుప్పం, పుంగనూరు	: 97036 18724
మదనపల్లి, పీలేరు, తంబళ్లపల్లి	: 99854 22298
శ్రీకాళహస్తి, పుత్తూరు, నగరి, సత్యవేడు	: 99890 59755



శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వినియోగించే సూర్యప్రభ వాహనం పటిష్ఠతను పరిశీలించేందుకు బుధవారం టీటీడీ అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. అధిక బరువుతో కూడిన ఈ వాహనాన్ని ఆలయం ముందు ఊరేగించి.. పరిశీలించారు. వాహన బేరర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులు గమనించారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

తిరుచానూరు రైల్వే స్టేషనుకు తొలి రైలు వచ్చింది. హజర్ నాందేడ్-తిరుపతి ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఉదయం 11.40 గంటలకు రావాల్సి ఉండగా, మూడు గంటల ఆలస్యంగా మధ్యాహ్నం 3.18 గంటలకు చేరుకుంది. ఈ కొత్త స్టేషన్‌లో దిగే ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించడానికి తిరుపతి స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ ముందుగానే వచ్చారు. ప్రత్యేక రైలు సమాచారం తెలుసుకున్న కొందరు ప్రయాణికులు స్టేషన్‌కు చేరుకున్నారు. వారికి విశ్రాంతి గదుల్లో వసతులు కల్పించి.. ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశారు. సాధారణ ప్రయాణికుల కోసం టికెట్ బుకింగ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు.

కొసమెరుపు: ఈ ప్రత్యేక రైలులో 170 మంది ప్రయాణికులు ప్రయాణించగా, అందరూ రేణిగుంట రైల్వే జంక్షన్‌లో దిగారు. టీటీఐలు మాత్రం తిరుచానూరు వరకు వచ్చారు. ఈ ప్రత్యేక రైలు 6.40 గంటలకు తిరిగి బయలు దేరింది. రేణిగుంట జంక్షన్ పేరు పాతది కావడంతో అందరూ అక్కడే దిగారని అధికారులు తెలిపారు. తిరిగి అక్కడే ఎక్కుతారన్నారు. - తిరుపతి(సెంట్రల్), ఆంధ్రజ్యోతి



తిరుచానూరు రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ప్రత్యేక రైలు

మెప్మా.. ఇదేంటి చెప్మా..!

- ఆర్పీల అంతులేని అవినీతి
- వెలుగులోకి వచ్చిన నలుగురిపై చర్యలు
- మిగిలిన వారి మాటేమిటో?

- బైరాగపట్టెడలో ఓ మహిళా సమాఖ్య ఉంది. దాని నిర్వహణ మొత్తం మహిళా ఆర్పీ భర్త చూస్తారు. ఆ సమాఖ్యపై పలు ఆరోపణలు వచ్చాయి. మహిళా సభ్యులకు రాత్రి 10 గంటల సమయంలో ఫోన్లు చేసి ఇప్పుడే లెక్కలు చూసేందుకు రావాలని ఒత్తిడి చేశారన్న ఫిర్యాదులు మెప్మా అధికారులకు వెళ్లాయి. వాళ్లేమో చూసీచూడనట్టు వదిలేశారు.రుణాల మంజూరులోనూ పక్షపాతం చూపుతారన్న విమర్శలున్నాయి. కొందరు అధికారులకు వాటాలు వెళ్లడం వల్లే ఇలాంటి ఫిర్యాదులను పట్టించుకోలేదన్న ఆరోపణలున్నాయి.


బైరాగపట్టెడలోని ఆర్పీ భర్త నిర్వహిస్తున్న ఓ మహిళా సమాఖ్య

- లక్ష్మీపురంలో ఓ మహిళా ఆర్పీ వైసీపీ హయాంలో చెలరేగిపోయారు. సభ్యుల నగదును బ్యాంకులో జమ చేయకుండా ఫేక్ రసీదులు చూపించారు. కూటమి ప్రభుత్వం రాగానే ఈ వ్యవహారం బయటకు వచ్చింది. దాదాపు రూ.కోటి చుట్టేసిన ఆమెను బుజ్జగించి ప్రామిసరీ నోట్ రాయించుకుని వదిలిపెట్టేశారు. ఏడాదవుతున్నా ఆమె ఆ మొత్తాన్ని తిరిగివ్వలేదు.

తిరుపతి, ఆంధ్రజ్యోతి

తిరుపతి మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ)లో అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. కొంతమంది రిసోర్స్ పర్సన్లు (ఆర్పీలు) అక్రమంగా డ్వాక్రా సంఘాలు, పొదుపు గ్రూపుల ద్వారా నిధులను స్వాహా చేసినట్టు అధికారులు గుర్తించారు. ఈక్రమంలో నలుగురు ఆర్పీలను తప్పించారు. దీపికా సమాఖ్య ఆర్పీ నౌహీరా రూ93లక్షలు, తెలుగుతల్లి సమాఖ్య ఆర్పీ హేమలత రూ22లక్షలు, బాలాజీ సమాఖ్య ఆర్పీ భారతి 27.57లక్షలు స్వాహా చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసులు నమోదయ్యాయి. లక్ష్మీపురానికి చెందిన మరో ఆర్పీ లత రూ.90 లక్షలు స్వాహా చేశారని ఏడాది క్రితం నిర్ధారించి తాత్కాలికంగా తప్పించారు. నగదు తిరిగి చెల్లించేలా ప్రామిసరీ నోటు రాయించుకున్నారు. అయితే ఇప్పటివరకు చెల్లించకపోవడంతో ఆమెపైనా కేసు నమోదు చేయించామని మెప్మా అధికారి కృష్ణవేణి తెలిపారు.

జీతం కన్నా గీతం ఎక్కువ

ఆర్పీల నెల వేతనం రూ.8వేలు. రుణాల మంజూరుకు సభ్యుల నుంచి వసూలు చేయడమే ఎక్కువన్న విమర్శలున్నాయి. కొందరైతే నకిలీ గ్రూపులను సృష్టించి లక్షలాది రూపాయల రుణాలను మింగేస్తున్నారు. అవినీతి ఆర్పీలకు అండగా ఉంటూ వారికి పొదుపు సభ్యుల ఆధార్ కార్డులను మెప్మా కార్యాలయంలోని కొందరు ఉద్యోగులు ఇస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కార్యాలయంలోని కొందరు సీవోలు తమ వంతుగా సహకరిస్తున్నారన్న విమర్శలున్నాయి.

అనర్హులే ఆర్పీలు : తిరుపతిలో 155 మంది ఆర్పీలు ఉన్నారు. 5 వేల డ్వాక్రా సంఘాలు అధికారికంగా ఉన్నప్పటికీ సుమారు 4,600 సంఘాలు 162 సమాఖ్యలు మాత్రమే క్రియాశీలకంగా ఉన్నాయి. చాలావరకు అనర్హులు ఉన్నారన్న విమర్శలున్నాయి.

బోగస్ దందా

నకిలీ రసీదులతో బ్యాంకులనుంచి నగదు డ్రా చేయడం, నకిలీ గ్రూపులు సృష్టించి అవినీతికి పాల్పడిన ఘటనలు పొదుపు సంఘాలను కుదిపేస్తున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో బోగస్ గ్రూపులతో రూ.కోట్ల అవినీతి జరిగినట్టు స్పష్టమవుతోంది. మెప్మాలోని కొందరు అధికారుల అండతో ఆర్పీలు రుణ దందాను ఇంకా కొనసాగిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పనిలో పనిగా పొదుపు గ్రూపుల నుంచి దర్జాగా మామూళ్లు వసూలు చేస్తున్నారని సభ్యులు చెబుతున్నారు. అక్రమార్జనే ధ్యేయంగా బ్యాంకులను బురిడీ కొట్టించడంలో కొందరు ఆర్పీలు కీలకంగా వ్యవహరించారన్న విమర్శలున్నాయి. అలాంటి వారిపై చర్యలు లేకపోవడంతో మళ్లీ బోగస్ దందాకు తెరలేపారు.

ఆర్పీగా ఉండేవారు స్వయం సహాయక సంఘ మహిళా సభ్యురాలై ఉండాలి. అంతేకాకుండా నిరుపేద కుటుంబానికి చెంది, స్థానిక నివాసిగా ఉండాలి. 18 నుంచి 40ఏళ్ల వయస్సు కలిగి చురుగ్గా ఉండాలి. స్లమ్ లెవల్ ఫెడరేషన్‌కు కనీస 10వతరగతి, టౌన్ లెవెల్ ఫెడరేషన్‌కు ఇంటర్ విద్యార్హత తప్పనిసరి. సంఘాలలో మూడు నుంచి ఐదేళ్ల పనిచేసిన అనుభవం ఉండాలి. వీరు సంఘంలోని పేద కుటుంబాల కోసం పనిచేయగలిగి, సభ్యుల ఆర్థికాభివృద్ధికి సమావేశాలు నిర్వహించి శిక్షణ ఇవ్వాల్సి ఉంది. సమర్థవంతగా ఉంటూ, ఆదర్శవంతమైన సభ్యురాలిగా ఉంటేనే ఆర్పీలుగా ఎంపికయ్యే అవకాశం ఉంది. ప్రత్యేకించి నిజాయితీ, సహనం, నిబద్ధత, సేవాతత్వం కలిగి, అన్ని సంఘాల సభ్యుల ఆమోదం పొందిన వారై ఉండాలి. వాటితోపాటు మొబైల్, కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం. నెలలో కనీసం 25 రోజులు సంఘ సమావేశాలు నిర్వహించి అందుకు సంబంధించిన ఫొటోలు అప్‌లోడ్ చేసినప్పుడే వారికి నెలకు రూ.8వేలు వేతనంగా చెల్లిస్తారు. అయితే తిరుపతిలో చాలావరకు ఈ నిబంధనలేవీ పాటించడంలేదని స్పష్టమవుతోంది. కొందరు పురుషులు కూడా సమాఖ్యలు నిర్వహిస్తున్నారంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి సమాఖ్యను క్షుణ్ణంగా తనిఖీ చేసి ఆడిట్ చేయడంతో అవినీతికి చెక్ పెట్టవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఆడిట్ ప్రక్రియ మొదలైంది.

CTBTA DATE 18-09-2025

TODAY'S LIVE BIRDS & CHICKEN PRICES

CHITTOOR TIRUPATI BROILER TRADERS ASSOCIATION

టుడే సప్లై రేట్	142/-	డ్రెస్సుడ్ స్కిన్‌తో	260/-
రిటైల్ లైవ్ బర్డ్	167/-	స్కిన్‌లెస్	285/-

నేడు అమరావతికి డీఎస్సీ అభ్యర్థులు

సీఎం నుంచి రేపు నియామక పత్రాలు అందుకోనున్న 1,408 మంది

తిరుపతి(విద్య), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి చిత్తూరు జిల్లాలో డీఎస్సీకి ఎంపికైన 1,408 మంది అభ్యర్థులు గురువారం అమరావతికి బయలుదేరనున్నారు. వీరికి సచివాలయంలో శుక్రవారం సీఎం చంద్రబాబు నియామక పత్రాలను అందజేయనున్నారు. అభ్యర్థులకు సహాయంగా మరొకరిని తీసుకొచ్చేందుకు అనుమతించారు. ఇలా మొత్తం 2,456 మందిని అమరావతికి తీసుకెళ్లేందుకు 86 బస్సులను విద్యాశాఖ సిద్ధం చేశారు. వీరందరికీ ఉచిత ప్రయాణం, వసతి, భోజన వసతులను కల్పిస్తున్నారు. అమరావతికి వెళ్లే డీఎస్సీ అభ్యర్థులు, వారి సహాయకులు తిరుపతి- రేణిగుంట మార్గంలోని చదలవాడ రమణమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ఉదయం 7 గంటల నుంచి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆ తర్వాత వీరందరికీ పాస్‌లు జారీ చేస్తారు. అనంతరం బస్సులు బయలుదేరతాయి. రాత్రికి ఒంగోలులో బస చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం మధ్యాహ్నం భోజనం తర్వాత ఒంగోలు నుంచి బయలుదేరి 3 గంటలకు సచివాలయానికి చేరుకోనున్నారు. అక్కడ నిర్వహించే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ లెటర్స్ అందజేస్తారు. అభ్యర్థులు, వారి సహాయకులకు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా తీసుకెళ్లి.. తిరుపతికి తీసుకొచ్చేందుకు 344 మంది అధికారులను నియమించినట్లు తిరుపతి డీఈవో కేవీఎన్ కుమార్ తెలిపారు. ఒక్కో బస్సు పర్యవేక్షణకుగాను ప్రధానోపాధ్యాయుడు, ఒక ఉపాధ్యాయుడు, ఇద్దరు పీఈటీల చొప్పున 344 మంది పర్యవేక్షణ విధులు నిర్వహించనున్నారు.



సచివాలయం నుంచి బడికి

పుత్తూరు మండలం గోపాలకృష్ణాపురం సచివాలయంలో నల్లా శంకర్(44) ఐదేళ్లుగా పనిచేస్తున్నారు. ఈసారి ఎలాగైనా డీఎస్సీలో ప్రతిభ చాటుకుని టీచర్‌గా ఎంపిక కావాలనుకున్నారు. రేయింబవళ్లూ శ్రమించి ఎంపికయ్యారు. సోషల్ టీచర్‌గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని శంకర్ తెలిపారు.

భర్తతో పాటు తానూ టీచరు కావాలని..



భర్త ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. అర్హురాలైన తానూ ఉపాధ్యాయురాలిగా పనిచేయాలని పుత్తూరుకు చెందిన గాయత్రి భావించారు. ఈక్రమంలో వెలువడిన డీఎస్సీ నోటిఫికేషన్ ఆమెలో ఉత్సాహాన్ని నింపింది. ఓపక్క ఇంటిపని చేసుకుంటూ రాత్రి పూట పరీక్షకు సన్నద్ధమయ్యారు. ఆమె శ్రమ ఫలించింది. ఇంగ్లీషు ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ప్రత్యేకంగా కోచింగ్ తీసుకోకుండా పరీక్ష రాశానని గాయత్రి తెలిపారు.

- పుత్తూరు, ఆంధ్రజ్యోతి

30 రోజులు.. 28.41లక్షల మంది

- స్త్రీశక్తిలో లబ్ధి పొందిన మహిళలు

తిరుపతి(ఆర్టీసీ), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): స్త్రీ శక్తి పథకానికి విశేష ఆదరణ లభించింది. ఆగస్టు 15 నుంచి 30రోజుల్లో 28.41లక్షల మంది ఉచిత ప్రయాణ సౌకర్యం సద్వినియోగం చేసుకున్నారు.ఈ టికెట్ల విలువ రూ.11.35కోట్లు. ఈ మొత్తాన్ని ప్రభుత్వం ఆర్టీసీ ఖాతాలో జమ చేయనుంది. తొలి రోజు నుంచి క్రమేణా పెరుగుతూ చివరి దినానికి 12శాతం మహిళా ప్రయాణికులు గతేడాది కంటే పెరిగారు. రోజువారీగా రాబడిలో సరాసరి రూ. పాతిక లక్షలు తగ్గుముఖం పట్టినా గతంలో కంటే పెద్దగా తేడా కనిపించడంలేదని ఆర్టీసీ అధికారులు అంటున్నారు.

సదరన్ డిస్కంలో పదోన్నతులు

తిరుపతి(ఆటోనగర్), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): సదరన్ డిస్కంలో కొంత కాలంగా కోర్టులో ఉన్న పదోన్నతుల సమస్యలు తీరాయి. దీంతో బుధవారం పదోన్నతుల ప్రక్రియ ప్రారంభమైంది. కార్పొరేట్ కార్యాలయంలో ఉన్న జీఎం మురళీకుమార్, తిరుపతి ఎస్ఈ పి.సురేంద్రనాయుడు, నెల్లూరు ఎస్ఈ ఉమాపతికి సీజీఎంలుగాను, ఈఈలుగా ఉన్న 9 మందిలో తిరుపతి టౌన్‌ఈఈ వి.చంద్రశేఖర్ రావు, ఆర్‌ఏసీ విభాగంలో ఉన్న రాజశేఖర్ రెడ్డి, కొనుగోలు విభాగంలో వున్న సుబ్బారావుతోపాటు పలు జిల్లాల్లో ఉన్న ఆరుగురికి ఎస్ఈలుగా, అలాగే 13 మంది డీఈఈలకు ఈఈలుగా పదోన్నతులు కల్పిస్తూ సదరన్ డిస్కం సీఎండీ కె.సంతోషరావు ఉత్తర్వులు జారీ చేశారు.



మురళీకుమార్ - సురేంద్రనాయుడు

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి

'e'-ప్రొక్యూర్‌మెంట్

నిట్ నెం. 54 టు 55/డి.యమ్./2025-2026, తేది: 12-09-2025

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి సాంకేతిక విభాగమునందు 2 (రెండు) పనులకు గాను అర్హత కలిగిన రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి 'e'-టెండర్లు కోరుచున్నాము. బిడ్డు వివరముల కొరకు www.apeprocurement.gov.in లో చూడగలరు.

సం/- ఉపాధ్యక్షులు
తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ, తిరుపతి.

మహిళల ఆరోగ్యంతోనే బలమైన కుటుంబం


- స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన ప్రారంభం

తిరుపతి(వైద్యం), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతమైన మహిళలతోనే బలమైన కుటుంబ నినాదంతో ఈ నెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అన్నారు. నరసింహతీర్థం వీధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్(మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు) కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో కలిసి ఆయన పాల్గొన్నారు. జేసీ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య భద్రత కోసం జిల్లాలోని అన్ని ప్రభుత్వాస్పత్రుల పరిధిలో 536 వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళలు, కిశోర బాలికల ఆరోగ్యానికి సంబంధించి సూచనలు, సలహాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులను అందించనున్నట్లు తెలిపారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మహిళలు ఇంటి బాధ్యతలతోపాటు విద్య, ఉద్యోగం, వ్యాపారం వంటి అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నందున వారి ఆరోగ్యాన్ని కాపాడటం ఎంతో ముఖ్యమన్నారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్ ఇటువంటి కార్యక్రమాలతో మహిళల ఆరోగ్యానికి చేకూరే ప్రయోజనాలను వివరించారు. డీఎంహెచ్‌వో బాలకృష్ణనాయక్ మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ వసంతబాయి, కార్పొరేటర్లు సీకే రేవతి, కల్పన, బీజేపీ నేతలు సుచరిత, అజయ్, వైద్యాధికారులు కృష్ణకుమారి, హేమలత, మురళీకృష్ణ పాల్గొన్నారు.

గవర్నర్‌కు బ్రహ్మోత్సవాల ఆహ్వానం



తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలంటూ టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి బుధవారం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన విజయవాడలో రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

గంజాయి కనిపించకూడదు

- పటిష్ఠ ప్రణాళికతో ఎస్పీ చర్యలు

తిరుపతి(నేరవిభాగం), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లాలో గంజాయి అనేదే కనిపించకూడదు. ఇదీ రెండు రోజుల కిందట ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుబ్బరాయుడి ప్రాధాన్యం. ఈ దిశగా పటిష్ఠ ప్రణాళికను సిద్ధం చేసి.. అమలు చేసే దిశగా చర్యలు చేపడుతున్నారు. గంజాయి విక్రయాలు, వినియోగం, రవాణాపై గట్టి నిఘా ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అన్ని సబ్ డివిజన్ల పరిధిలోని గంజాయి మూలాలపై ఆరా తీశారు. గంజాయిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. గతంలో అరెస్టయి.. బెయిల్‌పై బయటకు వచ్చి ఇదే వ్యాపారం చేస్తున్న వారి కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. గత రెండేళ్ల వ్యవధిలో జిల్లాలో 500కు పైగా కేసులు నమోదు చేసి 2340 కిలోల గంజాయిని సీజ్ చేశారు. అయినా, రోజూ ఎక్కడో ఒక చోట గంజాయి అమ్మకాలు సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో ఇప్పటి వరకు గంజాయి కేసుల్లో పోలీసు రికార్డులకెక్కిన వారి జాబితాను బయటకు తీసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. అవసరమైతే పీడీ యాక్టు నమోదు చేసే యోచనలో ఉన్నారు. గంజాయిరహిత జిల్లాగా మార్చే యోచనలో ఎస్పీ సుబ్బరాయుడు పోలీసు అధికారులకు దిశానిర్దేశం చేశారు. గంజాయి మూలాలు, దిగుమతి అవుతున్న మార్గాల్లో నిఘా పెట్టి పది రోజుల్లో పూర్తిగా గంజాయిని పట్టుకోవాలని ఆదేశించారు. రైల్వే స్టేషన్లలో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఆ తర్వాత గంజాయి అనేది జిల్లాకు రాకూడదని సబ్ డివిజన్ల వారీగా ప్రత్యేక బృందాలకు ఎస్పీ స్పష్టంచేశారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda

తిరుపతి శాఖ, వివి మహల్ రోడ్, తిరుపతి

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువుకునే అనుబంధం 4 ప్రకారం)

ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 యొక్క 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని రూల్ 3తో చదివే సదరు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి **రూ.46,89,405/- (అక్షరాల నలభై ఆరు లక్షల ఎనభై తొమ్మిది వేల నాలుగు వందల ఐదు రూపాయల మాత్రమే) తేది.06-07-2025 వరకు** వడ్డీతో సహా కలిపి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా

ఋణగ్రహీతలు : Mrs కుష్బూ, C/o రామ్‌కేవల్
డి.నెం.203, సన్‌రైజ్ నెస్ట్ అపార్ట్‌మెంట్, తిమ్మినాయుడు పాలెం, తిరుపతి.

వార్లను కోరుతూ **తేది.07-07-2025 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ముఖ్యంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని చట్టము నందలి రూల్ 9 తో చదివే సదరు సెక్షన్ 13 సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.15-09-2025 న స్వాధీనం** చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **తేది.15-09-2025 నాటికి రూ.47,67,566/- (అక్షరాల నలభై ఏడు లక్షల అరవై ఏడు వేల ఐదు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)** మరియు తిరిగి చెల్లించే వరకు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ ప్లస్ కాస్ట్స్, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూలు-ఎ : మునుపటి చిత్తూరు జిల్లా, ప్రస్తుత తిరుపతి జిల్లా, రేణిగుంట సబ్-జిల్లా, తిరుపతి అర్బన్ మండలం, శెట్టిపల్లి పంచాయితీ, నెం.8 మంగళం గ్రామం ఖాతాలో, సర్వే నెం.4/1బి, సబ్ డివిజన్ చేసిన తరువాత సర్వే నెం.4/1బి1, శెట్టిపల్లి పంచాయితీ, కరకంబాడి రోడ్ రెసిడెన్షియల్ ఏరియా వద్ద ఎ.1.42.88 సెంట్లులో 2200 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము.

హద్దులు : తూర్పు: పి.కన్నయ్య గారి భూమి, **పడమర :** కె.శివారెడ్డి గారి భూమి, **ఉత్తరం :** 30 అడుగులు వెడల్పు రోడ్డు, **దక్షిణం :** తుడా ఆమోదిత ఇతరుల లే అవుట్స్.

ఈ హద్దుల మధ్య స్థలం కొలతలు తూర్పు నుండి పడమర ఉత్తరం వైపు 103.4 అడుగులు లేదా 31.495 మీటర్లు, తూర్పు నుండి పడమర దక్షిణం వైపు 104.6 అడుగులు లేదా 31.851 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం తూర్పు వైపు 202 అడుగులు లేదా 61.569 మీటర్లు మరియు మరియు ఉత్తరం నుండి దక్షిణం దక్షిణం వైపు 173 అడుగులు లేదా 52.730 మీటర్లు మొత్తం 19800 చ.అ.లు లేదా 2200 చ.గ.లు లేదా 1840.15 చ.మీ.లు ఖాళీ స్థలము మాత్రమే.

షెడ్యూలు-బి : షెడ్యూలు-ఎ లో వివరించిన దానిలోని 45.46 చ.గ.లు విస్తీర్ణం అవిభాజ్యపు వాటా పోర్షన్‌గా మరియు సదరు పైన తెలిపిన ప్రాగణం 2200 చ.గ.ల భూమి లోని 45.46 చ.గ.లు విస్తీర్ణం గల భూమి ఉపయోగ మరియు అనుభవ హక్కులుతో కామన్ ఏరియాలు మరియు సౌకర్యములు మొదలగునవాటితో సహా. పైన తెలిపిన దానిలోని సన్‌రైజ్ నెస్ట్ అపార్ట్‌మెంట్ యొక్క భవనములలోని ఫ్లాట్లు.

షెడ్యూలు-సి : మంగళం గ్రామ ఖాతాలోని, సర్వే నెం.4/1బి1, శెట్టిపల్లి పంచాయితీ, మంగళం రోడ్ వద్ద షెడ్యూలు-ఎ లో వివరించిన ప్రాంగణంలో నిర్మించిన సన్‌రైజ్ నెస్ట్ అపార్ట్‌మెంట్ లో తెలిపిన భవనములలోని రెండవ అంతస్థులో 1068 చ.అ.లు కొలతలతో ఫ్లాటు నెం.203 (పడమర ఫేసింగ్)తో గల యావదాస్తి.

హద్దులు : తూర్పు: ఓపెన్ టు స్కై, **పడమర :** కామన్ కారిడార్ మరియు ఫ్లాటు నెం.206, **ఉత్తరం :** మెట్లు, **దక్షిణం :** ఫ్లాటు నెం.204.

తేది : 15.09.2025, ప్రదేశం : తిరుపతి — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

మహిళల ఆరోగ్యంతోనే సమాజాభివృద్ధి


కార్యక్రమంలో మాట్లాడుతున్న తేజస్విని

భాకరాపేట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఆరోగ్యవంతమైన మహిళలతోనే బలమైన కుటుంబానికి పునాది ఏర్పడుతుందని పీహెచ్‌సీ వైద్యాధికారి తేజస్విని అన్నారు. భాకరాపేట పీహెచ్‌సీలో స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆమె బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అక్టోబరు 2 వరకు దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గుండె జబ్బులు, గర్భాశయ క్యాన్సర్, మధుమేహం, కిశోర బాలికల రక్తహీనతలాంటి సమస్యలను గుర్తిస్తారన్నారు. అవసరమైన చికిత్స అందిస్తారన్నారు. సూపర్‌వైజర్లు వసంత కుమారి, సుబ్రహ్మణ్యం, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి


చిన్నగొట్టిగల్లులో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

భాకరాపేట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): పరిసరాల పరిశుభ్రంగా పెట్టుకోవాలని ఎంపీడీవో గిడ్డయ్య అన్నారు. చిన్నగొట్టిగల్లులో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున నివాస ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా పెట్టుకోవాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు భాగ్యలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర రెడ్డి, టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, సర్పంచ్ మనోహర్, కార్యదర్శి వెంకటేశులు, టీడీపీ నేతలు మోహన్ రెడ్డి, రమణ, చోటా సాహెబ్, స్వచ్ఛ భారత్ కో-ఆర్డినేటర్ గిరిబాబు పాల్గొన్నారు.

అక్టోబరు 16 వరకు రాష్ట్రీయ పోషణ్ మాసం


అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

భాకరాపేట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): చిన్నారులు పోషకాహార లోపాన్ని నివారిద్దామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుహాసిని అన్నారు. చిన్నగొట్టిగల్లు మండలం చట్టేవారిపాళెం అంగన్‌వాడీ కేంద్రంలో రాష్ట్రీయ పోషణ్ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి అక్టోబరు 16 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పిల్లల్లో స్థూలకాయాన్ని నివారించడానికి చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆహారంతో పాటు ఆకుకూరలు, కూరగాయాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు.

తలకోన హుండీ ఆదాయం రూ.3.37 లక్షలు



ఎర్రావారిపాలెం, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి); తలకోన సిద్దేశ్వర స్వామి రెండు నెలల హుండీ ఆదాయం రూ.3.37 లక్షలు వచ్చింది. ఆలయ పాలానాధికారి, ట్రస్ట్ ఛైర్మన్ సోమనాథరెడ్డిలు ఈవిషయం తెలిపారు. బుధవారం హుండీలను తెరిచి లెక్కించారు. శాశ్వత హుండీ ద్వారా రూ.2,81,606, నిత్యాన్నదానం హుండీ ద్వారా రూ.56,713 ఆదాయం వచ్చిందన్నారు. దేవదాయ శాఖ తిరుపతి పర్యవేక్షకులు ఫణిరాజశయ ఆధ్వర్యంలో లెక్కింపు ప్రక్రియ జరిగింది.

గుడి తొలగింపునకు గ్రామస్తుల అభ్యంతరం


గ్రామస్తులతో కలసి కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న పరంధామయాదవ్, చంద్రాముదిరాజ్,

తిరుపతిరూరల్, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): వేదాంతపురం పంచాయతీ రాందాసుకాలనీలోని లాయర్స్‌లేవుట్‌ని ఆనుకుని ఏర్పాటుచేసిన నడివీధిగంగమ్మ గుడిపై వివాదం నెలకొంది. తన ప్లాట్‌లోకి వెళ్లేదారికి అడ్డుగా 33అడుగుల రహదారిని ఆక్రమించి నిర్మించిన గంగమ్మ గుడి షెడ్‌ను తొలగించాలని కె.సుబ్బలక్ష్మి అనే మహిళ ఇటీవల అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్థల హద్దుల గుర్తింపు, తొలగింపుపై బుధవారం పంచాయతీ సిబ్బంది, ఆర్‌ఐ కాలనీకి చేరుకున్నారు. దీంతో గ్రామస్తులు, మహిళలు పెద్దఎత్తున్న అక్కడికి చేరుకున్నారు. తొలగింపుయత్నాన్ని అడ్డుకున్నారు. ఈసందర్భంగా పలువురుగ్రామస్తులు మాట్లాడుతూ.. పంచాయతీ స్థలంలో పదేళ్ల క్రితం గంగమ్మతల్లిని ప్రతిష్టించి ఏటా జాతరను నిర్వహిస్తున్నామన్నారు. ప్లాట్‌లోకి వెళ్లేందుకు అనేక దారులు ఉన్నాయన్నారు. అమ్మవారి గుడిని తొలగించాలని పట్టుబడుతుండడం భావ్యం కాదన్నారు. భజరంగదళ్ ప్రతినిధులు, బీజేపీనేతలు మద్దతు తెలిపారు. కార్యదర్శి, ఆర్‌ఐలకు గ్రామస్తులు వినతి సమర్పించారు. టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షుడు చెరుకుల పరంధామయ్య యాదవ్, కూటమినాయకులు చంద్రాముదిరాజ్, శ్యాంబాబు, బీజేపీనేతలు తేజ, కిరణ, భజరంగ్‌దళ్ ప్రతినిధులు విష్ణుప్రతీక్‌రెడ్డి, కిరీటీరెడ్డి పాల్గొన్నారు.

అసలే గుంతలు..వర్షం కురిస్తే అవస్థలమయమే



తిరుపతి రూరల్, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): పూతలపట్టు-నాయుడుపేట జాతీయ రహదారి నుంచి ఆర్సీపురం మార్గంలో వేదాంతపురం అగ్రహారం సర్కిల్‌కి ఆనుకుని రహదారిపై చెరువునీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో అటువైపుగా ప్రయాణించే వాహనదారులు, పాదాచారులు అవస్థలు పడుతున్నారు. రహదారి పక్కనే ఉన్న అవిలాల చెరువు నుంచి ఈనీరు రహదారిపైకి చేరుతోంది. మార్గంలో రహదారిపై పలుచోట్ల గుంతలున్నాయి. నీటిలో గోతులు కనిపించడంలేదు. ఎదురెదురుగా వేగంగా ప్రయాణించే వాహనాల నుంచి నీరు పైకి ఎగచిమ్మడం ఇబ్బందికరంగా మారింది.

ముక్కంటి సేవలో చీఫ్ పాస్‌పోర్ట్ అధికారి



శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ముక్కంటి ఆలయాన్ని జాతీయ చీఫ్ పాస్‌పోర్ట్ అధికారి కేజే శ్రీనివాస్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేద ఆశీర్వాదమిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఏఈఓ మోహన్, స్థానిక పాస్‌పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు విరాళం


విరాళాన్ని ఛైర్మన్‌కు అందజేస్తున్న దాత

తిరుమల, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): టీటీడీ ఎస్వీ గోసంరక్షణ ట్రస్టుకు బుధవారం రూ.5 లక్షలు విరాళంగా అందింది. బెంగళూరుకు చెందిన నందన ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ రవిచంద్ర ఈ విరాళాన్ని అందజేశారు. విరాళం డీడీని తిరుమలలో ఛైర్మన్ బీఆర్ నాయుడికి దాత అందజేశారు.

శ్రీవారికి శాస్త్రవేత్త గాత్రార్చన



తిరుమల, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): ప్రవాస భారతీయురాలు డాక్టర్ పద్మావతి బృందం గాత్ర కచేరి భక్తులను అలరించింది. శ్రీవారి ఆలయం ముందున్న నాదనీరాజనం వేదికపై బుధవారం సాయంత్రం ఆమె జగదోద్ధారణ, శ్రీమన్నారాయణ, తంబూరి మీటేదవ, శరణం భవ.. కీర్తలను ఆలపించి శ్రోతల మనసుదోచారు. జెండర్ సైంటిస్ట్‌గా ఉన్నతస్థాయిలో ఉన్న ఆమె ఇప్పటికే అనేక కచేరీలు నిర్వహించి ప్రసంశలు అందుకున్నారు. తాజాగా బుధవారం మరోసారి తిరుమలకు వచ్చి శ్రీవారికి గాత్రర్చన చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


రాజ్ కిరణ్ (ఫైల్ ఫొటో)

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. రేణిగుంటకు చెందిన రాజ్ కిరణ్(32) తిరుపతి విమానాశ్రయంలోని సీసీ కెమెరాల పర్యవేక్షణ విభాగంలో పని చేస్తుంటాడు. స్నేహితుడు మధుతో కలిసి సొంత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై బుధవారం శ్రీకాళహస్తి పట్టణానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో పట్టణ శివార్లలోని మిట్టకండ్రిగ వద్ద తిరుపతి రహదారిపై లగేజీ ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రాజ్ కిరణ్‌ను స్థానికులు శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజ్ కిరణ్‌కు భార్య, 5 నెలల కొడుకు ఉన్నారు.

కానిస్టేబుల్‌పై దాడి చేసిన నిందితుడి అరెస్టు

తిరుపతి (నేరవిభాగం), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసే కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించి, దాడి చేసిన నిందితుడిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. నిందితుడైన తనపల్లి గ్రామానికి చెందిన హేమంత్ సుధాకర్‌ను రామానాయుడు కల్యాణ మండపం సమీపంలో సీఐ రామకృష్ణ అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. బుధవారం తెల్లవారుజామున 2.20 గంటలకు బ్లూకోల్ట్1 పెట్రోలింగ్‌లో ఉన్న ప్రసాద్, శివయ్యకు న్యూసెన్స్ ఫిర్యాదు వచ్చింది. దీంతో వీరు మాయా బార్ వద్ద తనిఖీకి వెళ్లారు. అక్కడ ముగ్గురు వ్యక్తులు తిరుగుతుండగా వారిని వెళ్లిపోవాలని హెచ్చరించారు. వీరిలో హేమంత్ సుధాకర్ కానిస్టేబుల్‌ను దూషించాడు. సర్ది చెప్పేందుకు వచ్చిన అతడి ఫ్రెండ్ యశ్వంత్‌ను కొట్టాడు. కానిస్టేబుల్ ప్రసాద్‌పైన దాడి చేసి.. కాలర్ పట్టుకుని బెదించాడు. కానిస్టేబుల్ సమాచారంతో అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ప్రభుత్వ విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిని అడ్డుకోవడం, గాయపరచడం, బెదిరించడం, వంటి నేరాలకు పాల్పడిన హేమంత్ సుధాకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడిని అరెస్టు చేశారు.

అనుమానాస్పదస్థితిలో బాలుడి మృతి


లోకేష్ మృతదేహం

నాయుడుపేట టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపులో అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి చెందాడు. పిచ్చిరెడ్డి తోపులో నివాసం ఉంటున్న వెంకటకృష్ణ, తులసీ దంపతులు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఇటీవల తులసి ఓ ప్రైవేట్ కర్మాగారంలో పనిలో చేరగా, వెంకటకృష్ణ ట్రాక్టర్ డ్రైవర్‌గా వెళ్తున్నాడు. బుధవారం ఉదయం వీరిద్దరూ పనులకు వెళ్లారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఇంటికి వచ్చిన వెంకటకృష్ణ కుమారుడు లోకేష్(7) వరండాలో అచేతనంగా పడి ఉండడం గమనించాడు. వెంటనే నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే బాలుడు మృతి చెంది ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. బాలుడు నోట్లో నురగ వచ్చి ఉండడంతో లోకేష్ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఏకాదశి ఉత్సవం



నారాయణవనం, సెప్టెంబర్ 17(ఆంధ్ర జ్యోతి): నారాయణవనం పట్టణంలో కొలువై ఉన్న పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరుడి ఆలయంలో బుధవారం ఏకాదశి సందర్భంగా సాయంత్రం ఉభయ నాంచారులతో వెంకన్న తిరుచ్చి వాహనంపై మాడ వీధుల్లో విహరించారు. ఉదయం స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పుష్పాలతో, స్వర్ణాభరణాలతో అలంకరించి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అర్చనలు చేపట్టారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకన్నను తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేసి ఊరేగించారు.

జిల్లాస్థాయి పోటీలకు జట్ల ఎంపిక


హోరాహోరీగా ఖోఖో పోటీ

పుత్తూరు, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లాస్థాయి పోటీలకు ఉత్తమ ప్రదర్శనను నిర్వహించిన క్రీడాకారులను ఎంపిక చేశామని మండల కోఆర్డినేటర్ గోపీ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల స్థాయిలో అండర్ 14, 17 బాలబాలికలను ఖోఖో, బ్యాడ్మింటన్, యోగా పోటీలను నిర్వహించామన్నారు. పీడీలు జయప్రకాష్, మోహన్, గుర్రప్ప, వేలు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలతో బెంబేలు

● ఊరెళ్తే చెప్పాలంటున్న పోలీసులు


అబ్దుల్ నజీర్ ఇంట్లో చిందరవందరగా సామాన్లు

చంద్రగిరి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆదివారం సాయంత్రం చంద్రగిరి ప్రశాంత్ నగర్‌లో రిటైర్డు సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్ అబ్దుల్ నజీర్ ఇంట్లో చోరీ జరిగింది. ఇటీవల రెడ్డివారిపల్లెలో ఈశ్వర్, గీత రెండు ఇండ్లల్లో చోరీ జరిగింది. రామిరెడ్డిపల్లె, గంగుడుపల్లె సచివాలయాల్లో ప్రింటర్లు, స్కానర్లు, కంప్యూటర్లు అపహరించుకుపోయారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారస్తుల ఇళ్ళనే దొంగలు లక్ష్యంగా ఎంచుకుంటున్నారు. రాత్రి వేళ పోలీసులు గస్తీ నిర్వహిస్తున్నా చోరీలు ఆగడంలేదు. అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను కట్టడి చేయవచ్చునని పోలీసులు పేర్కొంటున్నారు. పలు ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీనివల్ల దొంగలను సులభంగా గుర్తించవచ్చునంటున్నారు. గతంలో చంద్రగిరిలో ఏటీఎంలో చోరీ నిందితులను సీసీ కెమెరాల సాయంతోనే పట్టుకున్నారు.

కెమెరాలకు దరఖాస్తు చేసుకోవాలి

మండలంలో ఎవరైనా ఊరు వెళ్తున్నామని ముందుగా చెబితే ఇంటికి ఎల్‌హెచ్‌ఎంఎస్ కెమెరాలను ఏర్పాటు చేస్తాం. తిరుపతి ఎస్పీ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ నుంచి ఆ ఇళ్లను పర్యవేక్షిస్తారు. ఈకెమెరాలకు ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చు. స్థానికంగా కూడా నిఘా పెడతాం. .

-ఇమ్రాన్‌బాషా, ఇన్‌చార్జ్ సీఐ

సూరప్పకశం ప్లాట్లకు అనూహ్య స్పందన

● 24 వరకు వేలం పొడిగింపు

తిరుపతి, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి) : రేణిగుంట-తిరుచానూరు హైవే సమీపంలో సూరప్పకశం వద్ద శ్రీపద్మావతి నగర్ లేఔట్‌లో ప్లాట్లకు సంబంధించి 13వ విడత ఈ-వేలానికి విశేష స్పందన లభించింది. 103 ప్లాట్లు అమ్మకం జరిగి సుమారు రూ37.80కోట్లుకు పైగా తుడాకు ఆదాయం లభించింది. దీంతో బుధవారంతో ముగిసిన ఈ-వేలంను 24వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ శుభం బన్సల్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తుడా కార్యదర్శి డాక్టర్ ఎన్.వి.శ్రీకాంత్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఆసక్తి కలిగినవారు రూ.వెయ్యి చెల్లించి తుడా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని తుడా భూసేకరణ అధికారి ఎస్.సృజన తెలిపారు. ఎల్ఐజీ ప్లాట్లకు రూ50వేలు, ఎంఐజీ ప్లాట్లకు లక్ష, హెచ్ఐజీ ప్లాట్లకు రూ2లక్షలు ఈఎండీ చెల్లించి, ప్లాట్ నెంబర్ల ప్రకారం సంబంధిత తేదీలలో వేలంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

శాశ్వత పరిష్కారం చూపండి

● మంగళం పంచాయతీలో పేరుకున్న సమస్యలు


ధ్వంసమైన మ్యాన్‌హోల్

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మంగళం పంచాయతీ పరిధిలో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఆర్టీవో కార్యాలయం పక్కన మంగళం క్వార్టర్స్‌కు వెళ్లే మార్గంలో కనుచూపు మేరా సమస్యలే కనిపిస్తున్నాయి. ఈ రోడ్డు సప్తగిరికాలనీ, మంగళం క్వార్టర్స్ పంచాయతీలకు సరిహద్దుల్లో ఉండటంతో నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. అత్యవసర సమస్యలపరిష్కారంలోనూ నువ్వానేను అంటూ జాప్యం చేస్తున్నారు. దీంతో కొన్నేళ్లుగా ఇక్కడ మ్యాన్‌హోల్ సమస్యకు పరిష్కారం లభించటంలేదు. పనులు నాసిరకంగా చేయడంతో అనతికాలంలోనే మ్యాన్‌హోల్ గ్రిల్స్ ధ్వంసమైపోయాయి. గతంలో లాగే రంధ్రం ఏర్పడి ప్రమాదకరంగా ఉంటోంది. అదే దారిలో కాస్త ముందుకెళితే చెత్తకుప్ప డంప్‌యార్డును తలపిస్తోంది. దినపత్రికల్లో వార్తలు వచ్చిన రోజు శుభ్రం చేస్తారు. తర్వాత పట్టించుకోవడం లేదు. కంపు భరించలేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఇరు పంచాయతీల కార్యదర్శులు ఏకాభిప్రాయానికి వచ్చి సమస్యలు పరిష్కరించాల్సి ఉంది.

డీపీటీవో స్లాబ్‌కు మరమ్మతులు


డీపీటీవో కార్యాలయం ముందు స్లాబ్‌కు మరమ్మతులు చేస్తున్న కార్మికులు

తిరుపతి(ఆర్టీసీ), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆర్టీసీ జిల్లా ప్రజారవాణాధికారి కార్యాలయం ముందున్న స్లాబ్‌కు మరమ్మతులు జోరుగా సాగుతున్నాయి. మొదటి, రెండో అంతస్తులో వివిధ కార్యాలయాలు ఉండడంతో వాహనాల రాపిడికి స్లాబ్ పూర్తిగా దెబ్బతింది. దీంతో బీటలు వారిన సందుల నుంచి వర్షం నీరు కిందరూముల్లోకి ఉరుస్తోంది. ఈ సమస్యను గుర్తించిన ఇంజనీరింగ్ అధికారులు తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారు. పొడిబారిన సిమెంట్ పెళ్లలను తొలగించి కొత్తగా కాంక్రీటు వేస్తున్నారు. కాన్ఫరెన్స్ హాల్లో ఊడిపోయిన ఫ్లోరింగ్ టైల్స్‌ను తొలగించి సిమెంట్ కలవతో పూతవేసి బాగుచేశారు.

బ్రహ్మోత్సవాల్లో భద్రతకు పెద్దపీట

● సీవీఎస్వో మురళీకృష్ణ ఆదేశం



తిరుమల, సెప్టెంబరు17 (ఆంధ్రజ్యోతి): కట్టుదిట్టమైన భద్రత మధ్య శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణ ఆదేశించారు. బ్రహ్మోత్సవాల్లో భద్రతపై టీటీడీ విజిలెన్స్, పోలీసు సమన్వయ సమావేశం బుధవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో జరిగింది. ఈసందర్భంగా భక్తుల భద్రత, రవాణా, పార్కింగ్, క్రౌడ్ మేనేజ్మెంట్, సేవలలో వినియోగించే వాహనాల సామర్థ్యం , అనుమానాస్పద వ్యక్తులపై నిఘా వంటి అంశాలపై చర్చించారు. అలాగే పార్కింగ్, ఘాట్‌రోడ్లలో రాకపోకలకు అంతరాయం లేకుండా చర్యలు, ఎలక్ట్రికల్ కటౌట్లు, ఎల్ఈడీ స్క్రీన్ల పటిష్టత, కార్మికులు, ఆర్టీసీ డ్రైవర్ల గుర్తింపు తనిఖీ వంటి అంశాలు చర్చకు వచ్చాయి. సమావేశంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, వివిధ విభాగాధిపతులు, జిల్లా పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ ఫలితాల్లో హనుమంతరావు ప్రతిభ

గూడూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లా ఓజిలి మండలం ఆర్మేనిపాడు గ్రామానికి చెందిన హనుమంతరావు స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్‌లో ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు సాధించాడు. హనుమంతరావు తల్లిదండ్రులు శ్రీనివాసులు, గురవమ్మ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గూడూరులో నివాసముంటున్న హనుమంతరావు పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేసే వాడు. పదో తరగతి వరకు ఓజిలిలో చదివిన హనుమంతరావు డిగ్రీ, ఎమ్మెస్సీ, ఎంఈడీ గూడూరులో పూర్తి చేశారు.

గంగమ్మగుడి ఛైర్మన్‌కు అభినందన


మహేష్‌యాదవ్, రుద్రకిషోర్‌ను అభినందిస్తున్న కిరణ్‌రాయల్

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్ర జ్యోతి): తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఛైర్మన్ మహేష్ యాదవ్, సభ్యుడు రుద్రకిశోర్‌లను జనసేన నేత కిరణ్ రాయల్ అభినందించారు. బుధవారం రాత్రి వారు ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆలయాభివృద్ధి కృషి చేయాలని, భక్తులకు మెరుగైన సేవలందించాలని కోరారు.

బీజేపీ నాయకుల అన్నదానం

తిరుపతి(ఉపాధ్యాయనగర్), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా బీజేపీ నాయకులు నగరంలో అన్నదానం చేశారు. తాతయ్యగుంట గంగమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేయించి, అన్నప్రసాదాలు అందజేశారు. బీజేపీ నాయకులు చంద్రారెడ్డి, గాలి పుష్పలత, నవీన్‌కుమార్ రెడ్డి, గుండాల గోపినాథ్‌రెడ్డి, తమ్మిశెట్టి చంద్రశేఖర్ రాయల్, కట్టమంచి చంద్రబాబు యాదవ్ పాల్గొన్నారు.

బురదమయంగా రోడ్లు

● అవస్థలు పడుతున్న సబ్ రిజిస్ట్రార్ కాలనీవాసులు



తిరుపతి(జీవకోన), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని ఒకటో డివిజన్‌లో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కాలనీలో రోడ్లు దుస్థితికి చేరుకున్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నాయి. రెండు రోజులపాటు కురిసిన వర్షాలకు ఈ రోడ్లపై నీరు చేరి, పాదచారులకు, వాహనదారులకు నరకం చూపిస్తున్నాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

తిరుమలలో కడపవాసి అనుమానాస్పద స్థితిలో మృతి

తిరుమల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి దర్శనార్థం తిరుమల కొచ్చిన కడపవాసి ఒకరు అనుమానాస్పద రీతిలో బుధవారం మృతి చెందాడు. కడప జిల్లా పెర్నాపల్లికి చెందిన వెంకటయ్య కళ్యాణ కట్ట లోని బాత్రూంలో పడి ఉండడాన్ని సిబ్బంది, భక్తులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. గుండెపోటా లేదా వేరే కారణాల చేత మరణించాడా అనే అంశంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తిరుపతిలో కూలిన పాత భవనం



తిరుపతి(నేరవిభాగం), సెప్టెంబరు 17(ఆంధ్ర జ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షానికి తిరుపతి నగరం కోటకొమ్మల లేఅవుట్‌లో పాత భవనం గోడ కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. ఫర్నిచర్ పూర్తిగా ధ్వంసమైంది. స్థానికుల సమాచారంతో ఈస్ట్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. చుట్టుపక్కల ప్రాంతాల్లోకి ఎవరూ వెళ్లకుండా చర్యలు చేపట్టారు. మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీనిపై బాధితులు ఎవరూ ఫిర్యాదు చేయలేదని ఈస్ట్ సీఐ శ్రీనివాసులు చెప్పారు.

ప్రసన్న వెంకన్న ఆలయంలో పవిత్రోత్సవాలు


పవిత్రాల ప్రతిష్ఠలో వేదపండితులు

వడమాలపేట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని అప్పలాయగుంటలో కొలువై ఉన్న ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు పవిత్రోత్సవాలను నిర్వహించనున్నారు. బుధవారం వేకువజామున స్వామిఅమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల సేవ, అర్చన నిర్వహించారు. అనంతరం యాగశాలలో వైదిక, హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. పద్మావతి, ఆండాల్ సమేత ప్రసన్న వేంకటేశ్వరుడికి వైభవంగా స్నపన తిరుమంజనం గావించారు. సాయంత్రం ఉభయ దేవేరులతో శ్రీవారిని విశేషంగా అలంకరించి తిరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు. భక్తులు నారికేళ, కర్పూర నీరాజనాలు సమర్పించారు. రాత్రి యాగశాలలో హోమం, వైదిక కార్యక్రమాలు, పవిత్రాల ప్రతిష్ఠ నిర్వహించారు.

మీడియా రైటింగ్స్‘ పుస్తకావిష్కరణ


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజని

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పద్మావతి మహిళా యూనివర్సిటీ జర్నలిజం విభాగ ప్రొఫెసర్ బీఎన్ నీలిమ మీడియా రైటింగ్స్ (పత్రిక, రేడియో, టీవీ కోసం రాయడం)పై పుస్తకాన్ని రాశారు. దీన్ని పద్మావతి వర్సిటీ వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజని బుధవారం ఆవిష్కరించారు. మీడియా రైటింగ్ అనేది గొప్ప నైపుణ్యమని, ఈ తరం ఈ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఈ పుస్తకం ఉపయోగపడుతుందని అన్నారు. రిపోర్టింగ్, ఫీచర్ రైటింగ్, ఎడిటోరియల్, రేడియో, టీవీ స్క్రిప్ట్ వంటి అంశాలపై ఈ పుస్తకం ఎన్నో విషయాలను తెలియజేస్తుందన్నారు. పుస్తక రచయిత నీలిమ మాట్లాడుతూ మీడియా రంగంలో పరిశోధకురాలిగా, అధ్యాపకురాలిగా తనకున్న అవగాహనకు పుస్తక రూపం ఇచ్చినట్టు చెప్పారు.

ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌కు సన్మానం


విజయభాస్కరరావును సన్మానిస్తున్న స్టూడెంట్ వాయిస్ ఫోరం నేతలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ విజయభాస్కరరావును పలువురు సన్మానించారు. స్టూడెంట్ వాయిస్ ఫోరం గౌరవాధ్యక్షుడు కల్లూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి లోకేశ్వరరెడ్డి, క్యాంపస్ అధ్యక్షుడు అభిషేక్‌రెడ్డి, పీడీఎఫ్ స్కాలర్ వీరభద్రయాదవ్ తదితరులు శాలువా, పూలమాలతో సన్మానించారు. నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గుర్రంకొండ శ్రీధర్, నెల్లూరు సుబ్రమణ్యం, ఎస్ఎంఆర్ అసోసియేషన్ అధ్యక్షుడు వరదా జగదీష్, మాజీ అధ్యక్షుడు పి.కె. సుబ్రమణ్యం, మీడియా కో-ఆర్డినేటర్ మనోజ్‌కుమార్‌సింగ్ తదితరులు సత్కరించారు.

స్టూడెంట్ కౌన్సిల్ ఏర్పాటు


నూతన స్టూడెంట్ కౌన్సిల్‌తో అధికారులు

తిరుపతి (విశ్వవిద్యాల యాలు), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పద్మావతి జూనియర్ కాలేజీలో స్టూడెంట్ కౌన్సిల్ ఏర్పా టైంది. ఇందుకు సంబంధిం చిన సభలో పద్మావతి వర్సిటీ వీసీ ఉమ, టీటీడీ డీఈవో వెంకటసునీల్, ఎస్జీఎస్ కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, పద్మావతి జూనియర్, పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాళ్లు భువనేశ్వరిదేవి, పద్మావతి పాల్గొని క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నాయకత్వ లక్షణాలు పెంచుకోవాలన్నారు. స్టూడెంట్ కౌన్సిల్ చేత ప్రతిజ్ఞ చేయించారు.

డాక్టరేట్ ప్రదానం


సైరాబాను

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పద్మావతి యూనివర్సిటీ ఎంబీఏ పరిశోధకురాలు ఎస్ఏ సైరాబాను డాక్టరేట్ పొందారు. ఇంపాక్ట్ ఆఫ్ టాలెంట్ మేనేజ్మెంట్ ఆన్ ఎంప్లాయీస్ పర్మార్ఫెన్స్ ఇన్ ఐటీ ఇండస్ట్రీ ఆఫ్ సౌత్ ఇండియా అంశంపై ప్రొఫెసర్ కాత్యాయిని పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేసినట్లు పీఆర్వో శ్రీరజని తెలిపారు.

ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు

10 ఎర్రచందనం దుంగల స్వాధీనం


ఎర్రచందనం దుంగలు, స్మగ్లర్లను అరెస్ట్ చూపుతున్న పోలీసులు

తిరుపతి, (మంగళం) సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా కేవీ బావి అటవీ ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేశారు. ఆర్ఐ సాయి గిరిధర్‌కు చెందిన ఏఆర్ఎస్ఐ మహేశ్వరనాయుడు బృందం స్థానిక ఎఫ్‌బీవో నాగేశ్వరనాయక్‌తో కలసి కోడూరు పరిధిలోని కేవీ బావి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున నొక్కోడి గుండం వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. చుట్టుముట్టి ఇద్దరిని పట్టుకోగలిగారు. మిగిలిన వారు తప్పించుకున్నారు. 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారు తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. సీఐ సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

‘నక్ష’ సర్వే పారదర్శకంగా ఉండాలి

తిరుపతి, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి) : నగర పరిధిలో నిర్వహిస్తున్న రీ సర్వే (నక్ష) పనులను గడువులోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న ప్రభుత్వ భూముల రీసర్వే పనులను కమిషనర్ స్వయంగా పరిశీలించారు. స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకుని సర్వే పారదర్శకంగా చేయాలని తెలిపారు. ముందుగా ప్రభుత్వ భూములను సర్వే చేసి, అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆదేశించారు. వాటి సరిహద్దులు పక్కాగా చేపట్టి, తర్వాత ప్రైవేటు భూములను సర్వే నిర్వహించాలని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డీసీపీ ఖాన్, సర్వేయర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

పీఎంఏవై-02తో అర్హులకు లబ్ధి

● అంగీకార్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కమిషనర్



తిరుపతి, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి) : ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 హౌసింగ్ పథకం పోస్టర్లను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బుధవారం ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఈ పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించి, అర్హులకు లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులు పీఎం సూర్య ఘర్, ముఫ్త్ బిజిలి యోజన పథకం కింద సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హౌసింగ్ డీఈ మోహనరావు, పీఎంఏవై ప్రతినిధులు డాక్టర్ కాటమరాజు, సంధ్య, హౌసింగ్ ఇన్‌చార్జ్ ఏఈలు సంతోష్, వినోద్, రాజేష్, అమెనిటీ సెక్రటరీలు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

తిరుమలకు గొడుగులు

● ఊరేగింపును ప్రారంభించిన గవర్నర్
● ఉత్తర చెన్నైలో మార్మోగిన గోవిందనామస్మరణ



ప్యారిస్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): తిరుమల బ్రహ్మోత్సవాల కోసం చెన్నై నుంచి గొడుగులు బయలుదేరాయి. తిరుక్కుడై సేవా సమితి ట్రస్టు, విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఫ్లవర్ బజార్ నుంచి గొడుగులు తిరుమలకు కదిలాయి. గవర్నర్ ఆర్ఎన్ రవి ఈ ఊరేగింపును ప్రారంభించారు. 21 గొడుగులతో చెన్నకేశవపెరుమాళ్ ఆలయం నుంచి మంగళ వాయిద్యాలు, భక్తుల గోవిందనామ స్మరణ మధ్య కదిలిన ఈ ఊరేగింపు ఎన్ఎస్సీ బోస్ రోడ్డు, వాల్‌టాక్స్ రోడ్డు, చూళై హైరోడ్డు, అవధాన పాపయ్య రోడ్డు, వడమలైపిళ్లై వీధి, చెల్లప్ప వీధి, కున్నూరు హైరోడ్డు, అయనావరం అంబత్తూరు, ఆవడి, తిరువళ్లూరు, పుత్తూరు మీదుగా ఈనెల 21 ఆదివారం ఉదయం 10 గంటలకు తిరుమల చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.

మలబార్-డబ్ల్యూహెచ్‌వో ఒప్పందంపై హర్షం

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): తల్లులు, చిన్నారుల ఆరోగ్యానికి మలబార్-డబ్ల్యూహెచ్‌వో అవగాహన ఒప్పందం చేసుకోవడంపై స్థానిక మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం హెడ్ రిజీష్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మలబార్ గ్రూప్ సీఎస్ఆర్ ప్రాజెక్టులో భాగంగా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఇండియాతో కలసి ‘నర్చరింగ్ బిగినింగ్స్’ ప్రాజెక్టును ప్రారంభించిందని, మలబార్ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఈ కార్యక్రమం అమలు కానుందని గుర్తు చేశారు. తిరుపతిలో వెనుకబడిన వర్గాల తల్లులు, చిన్నారులను గుర్తించి ఉచిత పోషకాహారం, ఆరోగ్య సేవలను అందిస్తామన్నారు.

టీబీ కిట్స్ పంపిణీ



తిరుపతి అర్బన్, సెప్టెంబరు 7(ఆంధ్రజ్యోతి): కస్తూర్బాగాంధీ కేంద్ర ట్రస్టు చైర్మన్ డాక్టర్ పి.సి.రాయలు ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం వందమంది టీబీ బాధితులకు కిట్స్ పంపిణీ చేశారు. గాంధీరోడ్డులోని కస్తూర్బాగాంధీ కేంద్ర ట్రస్టు కార్యాలయం వద్ద ప్రధాని మోదీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. దేశానికి ఆయన అందిస్తున్న సేవలు, సుపరిపాలనను కొనియాడారు. ముఖ్య అతిథిగా టీటీడీ బోర్డు సభ్యుడు జి.భానుప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. బీజేపీ నేత అజయ్‌కుమార్, జిల్లా లెప్రసి ఎయిడ్స్ ట్యూబర్ కొలోసిస్ అధికారిని డాక్టర్ శైజల తదితరులు పాల్గొన్నారు.

జీవన విధానంలో పరిశుభ్రత భాగం కావాలి


మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ఆరణి, కమిషనర్ మౌర్య

తిరుపతి(జీవకోన),సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): పరిశుభ్రత మన జీవన విధానంలో భాగం కావాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా కమిషనర్ మౌర్యతో కలిసి కరకంబాడీ రోడ్డు సబ్ రిజిస్ట్రార్ కాలనీలోని పార్కు స్థలాన్ని శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల శుభ్రతా ముఖ్యమేనన్నారు. కమిషనర్ మౌర్య మాట్లాడుతూ స్వచ్ఛమైన పరిసరాలతో ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్‌పర్సన్ సుగుణమ్మ, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కాలనీలో పార్కు స్థలాన్ని అభివృద్ధి చేయడమే గాక ఆట స్థలాన్ని సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. పార్కు ప్రాంగణంలో మొక్కలు నాటారు. తిరుపతి విశ్వం స్కూల్స్ విద్యార్థులు ఇందులో భాగస్వామ్యమయ్యారు. ఏపీ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ఊకా విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ ఆదం సుధాకర్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎంఈలు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, టీడీపీ నేతలు ఊట్ల సురేంద్రనాయుడు, ఖాయం వెంకటరత్నం, మహేశ్వరరావు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటాం

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): నగరంలోని విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. బుధవారం మధ్యాహ్నం రైల్వేకాలనీలోని విశ్వబ్రాహ్మణుల శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర విశ్వకర్మ కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో విశ్వకర్మకు ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. అన్నదానం చేశారు. అన్నమయ్య సంగీత నీరాజనం చేపట్టారు. కార్యక్రమంలో ఏపీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహయాదవ్, కనకాచారి, రాజేష్ పాల్గొన్నారు.

కళాశాలలకు స్థలం కేటాయించండి


జేసీకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘ నేతలు

తిరుపతి, (కలెక్టరేట్), సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలకు స్థలం కేటాయించి, వెంటనే నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తీసుకురావాలని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు హేమాద్రి యాదవ్, పలు విద్యార్థి సంఘ నేతలు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. తిరుపతి విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలు లేకపోవడంతో పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యను అందుకోలేక పోతున్నారన్నారు. ఎన్నోసార్లు వినతిపత్రాలు సమర్పించినా పరిష్కారం చూపకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్పందించకపోతే ఆందోళన ఉధృత చేస్తామన్నారు. విద్యార్థి సంఘ నాయులు సుధాకర్ తిరుమలేష్, మహేంద్ర నాయక్, జ్యోతి ప్రకాష్ పాల్గొన్నారు.

పద్మావతి విద్యార్థినికి బంగారు పతకం


రుక్మిణిని అభినందిస్తున్న అధ్యాపకులు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): అనంతపురంలో చేపట్టిన ఎన్‌సీసీ తల్ సైనిక క్యాంపులో పద్మావతి డిగ్రీ కాలేజీకి చెందిన విద్యార్థిని పి. రుక్మిణి పాల్గొన్నారు. నెల రోజులకు పైగా నిర్వహించిన ఈ క్యాంపులో భాగంగా టెంట్ పిట్చింగ్ అంశంలో ఈమె అత్యుత్తమ ప్రతిభకు గుర్తింపుగా బంగారు పతకాన్ని అందుకున్నారు. ప్రిన్సిపాల్ నారాయణమ్మ, ఎన్‌సీసీ అధికారులు సుహాసిని, హేమలత, అధ్యాపకులు అభినందించారు.

టీటీడీ సీపీఎస్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): టీటీడీ సీపీఎస్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. తిరుపతిలో బుధవారం చేపట్టిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా ప్రసాదరావు, సలహాదారుగా వెంకటేశం, అధ్యక్షులుగా దయాకర్, ప్రధాన కార్యదర్శి వెంకటమునిరాజు, కోశాధికారిగా తిరుమలమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీలక్ష్మి, రాజశేఖర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రవికుమార్, హనుమంతరెడ్డి, ఉపాధ్యక్షులుగా నరేష్, మునికిరణ్‌కుమార్, మధుసూదనరావు, శంకరప్ప, సువర్ణరెడ్డి, జాయింట్ సెక్రటరీలుగా హేమచంద్ర, ధనుంజయకుమార్, నరేష్‌కుమార్, గోవర్ధన్, శ్రీనివాసులు, నరసింహులు, ఆదిలక్ష్మి, శ్రీవాణి, కార్యవర్గ సభ్యులుగా యశోదమ్మ, చరణ్‌కుమార్, సుబ్బమ్మ, ధనలక్ష్మి, అశోక్, అరుణాయుధం, వంశీకృష్ణ, బాలకృష్ణ, కృష్ణవేణి, పండయన్, గౌరి, శ్రీధర్‌రెడ్డి, రమేష్, పృథ్వీ ఎన్నికయ్యారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు ఆగవు



తిరుపతి(ఆటోనగర్), సెప్టెంబరు17 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు ఆగవని జేఏసీ తిరుపతి సర్కిల్ నాయకులు దేవేంద్రరెడ్డి, మురళీధర్, ఎల్.చలపతి, నాగరాజు, ఐ.సుబ్రమణ్యం, జయమణి స్పష్టం చేశారు. ఈ మేరకు డిస్కం కార్పొరేట్ కార్యాలయం ఎదుట బుధవారం భోజన విరామ సమయంలో ధర్నా చేశారు. వారు మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో 1999 ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి 2004 ఆగస్టు లోపు నియమితులైన ఉద్యోగులకు జీపీఎఫ్‌తో కూడిన పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. 2022 ఏప్రిల్ నుంచి 2023 ఆగస్టు వరకు అరియర్స్ చెల్లించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2019లో నియమించిన జేఎల్ఎం గ్రేడ్-2లను రెగ్యులర్ చేయాలని కోరారు. నాయకులు వెలగటూరు గోపి, జనార్ధన్,శశి,కార్తీక్. సి.వివేణు, బి.జగదీష్, చలపతి పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు సహకరించండి

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): త్వరలో ప్రారంభం కానున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సహకరించాలని ఆర్టీసీ అసోసియేషన్ల ప్రతినిధులను డీపీటీవో జగదీష్ కోరారు. బుధవారం సాయంత్రం ఆయన వివిధ అసోసియేషన్ల నాయకులతో సమావేశమయ్యారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని కోరారు. డిప్యూటీ సీఎంఈ బాలాజీ, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

In the Court of the Junior Civil Judge (Junior Division) of Tirupati
O.S.No. 688/2024
Smt. Ammagunta Hemavathi ...Plaintiff
Vs.
P.Sivasankar ...Defendant
Suit Summons to the Defendant
P.Sivasankar S/o P.Ramakrishna, Aadhaar No. 88651167894, Mobile No: 89192 92365, Plot No.2, Block No. 58, Indiramma House, Daminedu, Tiruchanoor, Tirupati Rural (Mandal)
మీరు చెల్లించాల్సిన ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తంవాది మీపై దావా వేసియున్నారు. మీ హాజరు నిమిత్తం కోర్టువారు తేది. 23.10.2025 వాయిదా వేసియున్నారు. సదరు తేదీన ఉ॥ 10.30 గం॥లకు నేరులో గానీ లేక వకీలు ద్వారా హాజరై నీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది. 23.10.2025
ఆరిమాకుల భూపతి
వాది తరపు న్యాయవాది, తిరుపతి

బహిరంగ ప్రకటన
ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా! నా కక్షిదారు అయిన అన్నమయ్య జిల్లా రాజంపేట (మం॥), మందరం పోస్ట్, కొత్తఇండ్లు, డి.నెం.13/56లో నివసించు తంబేల వేణుగోపాల్ గారి భార్య తంబేల మారుతి గారికి హక్కుగల క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి సంబంధించి బి.మునెయ్య గారి పేరు మీదగల ఒరిజినల్ మూలాధార పత్రము నెం.2970/1985 తేది. 08.05.1985 ఆమె చిత్తూరు మురకం బట్టు బస్టాప్ నందు దారిపోయినందున చిత్తూరు తాలుకా పోలీసు స్టేషన్ నందు తేది. 19.09.2014న ఇచ్చిన కంప్లెంట్ మేరకు 22.09.2014 తేదీన సదరు పోలీసువారు నాట్ ట్రేసబుల్ సర్టిఫికేట్ జారీ చేసియున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తిని పి.నరసింహులు కుమారుడు పేరూరు యుగంధర్ అనువారు స్టేట్ బ్యాంక్ ఇండియా RASMECC, తిరుపతి నందు తనఖా వుంచి కొనుగోలు చేయుటకు సమ్మతించినారు. కావున సదరు పత్రము ఎవ్వరికైనా దొరికినయెడల మరియు క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తికి సంబంధించి, పై దస్తావేజులు గురించి ఏదైనా అభ్యంతరములు, క్లెయిమ్‌లు, వ్యవహారములు ఉన్న యెడల క్రింది అడ్రసుకు 7 రోజులగా తెలుపగలరు.
షెడ్యూలు: తిరుపతి జిల్లా, పూర్వము తిరుపతి సబ్ డిస్ట్రిక్ట్, ప్రస్తుతం రేణిగుంట సబ్ డిస్ట్రిక్ట్, తిరుపతి రూరల్ మండలం, పూర్వము తిరుచానూరు పంచాయతీ, తరువాత పద్మావతిపురం గ్రామ పంచాయతి, ప్రస్తుతం శ్రీనివాసపురం గ్రామ పంచాయితీ, శ్రీనివాసపురం రెసిడెన్షియల్ ఏరియా నెం.36, తిరుచానూరు గ్రామ లెక్కదాఖలా, సర్వే నెం. 257/10లో తూర్పు - పడమర: 51 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 35 అడుగులు, మొత్తం విస్తీర్ణం, 1785 చ॥అ॥ (లేదా) 198.33 చ॥గ॥లకు హద్దులు: తూర్పు: రోడ్, ప్రస్తుతం 33 అ॥ వెడల్పు గల రోడ్, పడమర: ఎం.జయరామిరెడ్డి ప్లాటు ప్రస్తుతం 40 అ॥, వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: బాగ్యాలు ప్లాటు ప్రస్తుతం తబేల మారుతి జాగా, దక్షిణం: బి.ధనంజయులు ప్లాటు ప్రస్తుతం ఇతరుల జాగా
దేశినేని జయచంద్ర, అడ్వకేట్,
డి.నెం. 23-15-80/1ఎ, పద్మావతి నగర్, తిరుపతి-517502
మొబైల్: 98481 24167

విశ్వకర్మ మొదటి వాస్తు శిల్పి : డీఆర్వో


నివాళి అర్పిస్తున్న డీఆర్వో నరసింహులు

తిరుపతి, (కలెక్టరేట్), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): విశ్వకర్మను మొట్టమొదటి వాస్తు శిల్పిగా భావిస్తారని డీఆర్వో నరసింహులు అన్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. డీఆర్వో మాట్లాడుతూ సృష్టికి ముందే విశ్వకర్మ జన్మించారని, సమాజానికి అవసరమైన వివిధ వృత్తులను సృష్టించారని అన్నారు. అందరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకుని సన్మార్గంలో నడవాలన్నారు.

పోలీసు రిజర్వు కార్యాలయంలో..



తిరుపతి (నేరవిభాగం), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): జిల్లా పోలీసు రిజర్వు కార్యాలయంలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వకర్మ చిత్రపటానికి ఎస్పీ సుబ్బరాయుడు, ఏఎస్పీ రవిమనోహరాచారి, రిజర్వ్ ఏఎస్పీ శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిజర్వు డీఎస్పీ రామకృష్ణ, సీఐ రమణారెడ్డి పాల్గొన్నారు.

ఎస్వీ శిల్పకళాశాలలో..

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ జయంతి వేడుకలను అలిపిరి మార్గంలోని శిల్ప కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో ఉన్న ఆయన విగ్రహాన్ని అలంకరించి, పూజలు చేశారు. ప్రిన్సిపాల్ కె.వెంకటరెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.

వైభవంగా విశ్వకర్మ ఊరేగింపు

తిరుపతి(జీవకోన), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): నగరంలో భగవాన్ విశ్వకర్మ ఊరేగింపు మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నేత నవీన్‌కుమా ర్‌రెడ్డిని స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కార్తీక్ ఆచారి, కార్యదర్శి శివ ఆచారి ఆధ్వర్యంలో సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే మోహన్, చిన్నం గారి రమణ, ఆకుల సతీష్, గిరిధర్, జల్లి మధుసూదన్, నరసింహా చారి, జగదీష్, విజయభాస్కర్ పాల్గొన్నారు.

వేడుకగా విశ్వకర్మ యజ్ఞమహోత్సవం


విశ్వకర్మ చిత్రపటానికి హారతి ఇస్తున్న ఎమ్మెల్యే ఆరణి

తిరుపతి అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక గాలివీధిలోని కాళికమ్మ ఆలయంలో బుధవారం భగవాన్ విశ్వకర్మ యజ్ఞమహోత్సవం వేడుకగా నిర్వహించారు. ఉదయం 7గంటలకు బెస్తవీధి కావమ్మగుడి నుంచి మహిళలు అభిషేక జల కలశాలను ఊరేగింపుగా తీసుకొచ్చి విశ్వకర్మ భగవానుని విగ్రహానికి అభిషేకం చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం విశ్వకర్మను రథంపై కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి -9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF SURNAME
I,VELAKACHERLA ANANDA REDDY (Old Name) S/o VELAKACHERLA NARASA REDDY, R/o.13/32, Seetharamapuram, RAJAMPETA, ANNAMAYYA Dt. AP-516126. I changed my Surname to VELAGACHARLA ANAND REDDY (New Name) S/o VELAKACHERLA NARASA REDDY. Henceforth I will be known as VELAGACHARLA ANAND REDDY (New Name).
AJT - 1636

CHANGE OF NAME
I, GADUPATI LAVANYA W/o G Narendra (Old Name), R/at D.No: 9-65/3, Gopalavanam, Srikalahasthi Town, Tirupati Dist, A.P-517644, do hereby declare that I have changed my name to GADUPUTI LAVANYA W/o GADUPUTI NARENDRA (New Name) for all purposes.
AJT - 1637

WANTED
తిరుపతిలోని ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు, సూపర్‌వైజర్లు, క్యాషియర్, స్టౌల్‌బాయ్స్, సప్లయర్స్ జొన్నరోటి, ఇడ్లీ, దోశ, వడ మాస్టర్లు (ఆడ/మగ) అనుభవం గలవారు కావలెను. 88977 00563, 93913 34785
AJT - 246010

WANTED
తిరుపతి వైకుంఠపురం ఆర్చి దగ్గర ప్రముఖ సెలూన్‌షాపు నందు పనిచేయుటకు కటింగ్ మాస్టర్స్ కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి: 95732 80991, 90102 51116.
AJT - 246070

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246709

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి






వాసంశెట్టి శుభాష్


రవళి, ఆర్కే రోజా


జ్యోతి

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో మంత్రి వాసంశెట్టి శుభాష్, మాజీ మంత్రి ఆర్కే రోజా, సినీ నటులు రవళి, జ్యోతి ఉన్నారు.

త్వరలో 'వాయుపుత్ర'

● దర్శకుడు చందూ మొండేటి వెల్లడి

తిరుమల, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): సితార బ్యానర్‌లో త్వరలో 'వాయుపుత్ర' అనే కొత్త సినిమా షూటింగ్ మొదలవుతుందని దర్శకుడు చందూ మొండేటి వెల్లడించారు. కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని బుధవారం దర్శించుకున్న ఆయన ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. ప్రతి సినిమాకు విడుదల ముందు, తర్వాత తిరుమలకు వస్తుంటామన్నారు. 'కార్తికేయ-2' ఓపెనింగ్ కూడా ఇక్కడే జరిగిందన్నారు. అలాగే 'తండేల్' విజయం తర్వాత కూడా చిత్ర బృందంతో వచ్చి స్వామిని దర్శించుకున్నట్టు చెప్పారు.



సర్వదర్శనానికి 12 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో 9 షెడ్లు సర్వదర్శన భక్తులతో నిండిపోయాయి. క్యూలైన్ శిలాతోరణం సర్కిల్ వరకు వ్యాపించింది. వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 6 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

సోమవారం హుండీ ఆదాయం: రూ.3.87 కోట్లు

మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 63,607

తలనీలాలు సమర్పించినవారు: 23,856



ఆండవన్ ఆశ్రమాధిపతికి టీటీడీ పెద్ద మర్యాద



తిరుమల, సెప్టెంబరు17 (ఆంధ్రజ్యోతి): శ్రీరంగం శ్రీమద్ ఆండవన్ ఆశ్రమాధిపతి వరాహమహాదేశికన్ టీటీడీ పెద్ద మర్యాదతో బుధవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం నైవేద్య విరామ సమయంలో అఖిలాండం వద్ద టీటీడీ అధికారులు, అర్చక బృందం పల్లకీలో తీసుకెళ్లిన శఠగోపాన్ని వారికి సమర్పించారు. అక్కడ నుంచి మంగళవాయిద్యాల నడుమ మహద్వారం నుంచి ఆలయంలోకి వెళ్లి మూలవిరాట్టును దర్శించుకున్నారు.

ఆ మృతుల వెనుక ఆర్థిక వివాదాలు?

● సెల్‌ఫోన్ డాటా విశ్లేషణ, పోస్టుమార్టం నివేదికలే కీలకం


ఆనవాళ్లు సేకరిస్తున్న సీఐ సుదర్శన ప్రసాద్

పాకాల, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పాకాలవారిపల్లె సమీపంలోని బయటపడిన మృతదేహాల కేసులో ఆర్థికాంశం కీలకంగా మారింది. ఆదివారం రెండు మృతదేహాలు, తర్వాత గోతుల్లో మరో ఇద్దరు చిన్నారులు విగతజీవులుగా కనిపించిన విషయం తెలిసిందే. మృతులది తమిళనాడుగా పోలీసులు నిర్ధారణకు వచ్చారు. తమిళనాడు పోలీసులతో వెంకటేష్ అనే వ్యక్తి వచ్చి మృతురాలు జయమాలను తన భార్యగా, దర్శిని, వర్షిణిలను కుమార్తెలుగా గుర్తించారు. మృతుడు కళైసెల్వన్ దగ్గర బంధువని పోలీసులకు చెప్పాడు. కాగా కొద్దికాలంగా భార్యాభర్తల మధ్య ఆర్థిక విషయంలో గొడవలున్నట్లు తెలిసింది. కువైట్ నుంచి తిరిగి వచ్చిన వెంకటేష్ బంధువు కళైసెల్వన్‌పై చీటింగ్ కేసు పెట్టినట్లు సమాచారం. ఈక్రమంలో జూలైలో భార్యాపిల్లలు కనిపించడంలేదని తిట్టచ్చేరి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశాడు. మృతదేహాల వివరాలు తెలిసినా జయమాల కుటుంబసభ్యులెవరూ సంఘటనా స్థలానికి రాలేదు. కళైసెల్వన్‌కు చెందిన వారు కూడా రాలేదు. జయమాల భర్త, మామ, బావలు మాత్రమే తమిళనాడు పోలీసులతో వచ్చారు. మృతదేహాల వద్ద రెండు సెల్‌ఫోన్లు దొరికాయి. చిన్నపాప మృతదేహం తలపై గాయాలున్నాయి. పోస్టుమార్టం రిపోర్టు, సెల్‌ఫోన్ల విశ్లేషణ వివరాలు వస్తే హత్యా లేదా ఆత్మహత్య అనేది తెలిసే అవకాశముందని పోలీసులు చెబుతున్నారు.

సుబ్రమణ్యంనాయుడికి కన్నీటి వీడ్కోలు

● అంతిమయాత్రలో పాడె మోసిన ఎమ్మెల్యే నాని


సుబ్రమణ్యంనాయుడి అంతిమయాత్రకు తరలివచ్చిన జనం



పాడె మోస్తున్న ఎమ్మెల్యే నాని

చంద్రగిరి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి మండలం గడ్డంవారిపల్లెలో బుధవారం డీసీఎంస్ చైర్మన్ పల్లినేని సుబ్రమణ్యంనాయుడికి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు కన్నీటి వీడ్కోలు పలికారు. శోకతప్త హృదయాలతో నివాళులర్పించారు. మధ్యాహ్నం జరిగిన అంతిమయాత్రలో ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా పాడె మోశారు. ఎమ్మెల్యే సతీమణి సుధారెడ్డి, కుమారుడు పులివర్తి వినీల్ దివంగత నేత కుటుంబ సభ్యులను ఓదారుస్తూ అండగా నిలిచారు. పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, టీడీపీ నాయకులు చంద్రప్రకాష్‌నాయుడు, మబ్బు దేవనారాయణరెడ్డి, జిల్లా నలుమూలల నుంచి నాయకులు, కార్యకర్తలు చేరుకుని సుబ్రమణ్యంనాయుడి పార్థివదేహానికి పూలమాలలు వేశారు. మధ్యాహ్నం ఆయన పార్థివ దేహంపై టీడీపీ జెండాను కప్పారు. తర్వాత అంతిమయాత్ర సాగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ పార్టీకి నిబద్ధతతో సేవలందించిన సుబ్రహ్మణ్యంనాయుడి మృతి పార్టీకి, తనకు తీరని లోటు అన్నారు. వైసీపీ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. నివాళులు అర్పించిన వారిలో వైసీపీ నేతలు మల్లం చంద్రమౌళి రెడ్డి, షేక్ మస్తాన్, బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పాకాల చరణ్ రెడ్డి, అగరాల భాస్కర్ రెడ్డిలు ఉన్నారు.

మామండూరు బాధితులకు ఊరట

● 22ఏ నుంచి విముక్తి కల్పించిన ప్రభుత్వం

● చొరవ తీసుకున్న తుడా చైర్మన్


తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్‌ను సత్కరిస్తున్న మామండూరు బాధితులు

తిరుపతి, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): మామండూరు తుడా లేఅవుట్ బాధితులకు శుభవార్త. రిజిస్ట్రేషన్లకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. గత వైసీపీ ప్రభుత్వంలో చంద్రగిరి మండలం మామండూరులో సుమారు పన్నెండెకరాల్లో 'జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్' పేరిట 139 ప్లాట్లతో తుడా ఎంఐజీ లేఅవుట్ వేసింది. అప్పటికి ఈభూములు 22ఏ (నిషేధిత జాబితా)లో ఉన్న విషయం దాచిపెట్టింది. ప్లాట్లు విక్రయించేసింది. తర్వాత రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో కొనుగోలుదారులు అవాక్కయ్యారు. అంతేకాదు లేఔట్ స్థలానికి మ్యాపింగ్‌కి మధ్య వ్యత్యాసం ఉండడంతో వీరు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. తుడా కార్యాలయం చుట్టూ తిరిగి వేసారిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డికి తమ సమస్యను మొరపెట్టుకున్నారు. ఆయన స్పందించి చొరవ తీసుకున్నారు. వెంటనే సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు లోకేష్, నారాయణల దృష్టికి తీసుకెళ్లారు. ఫలితంగా ఇక్కడి కొనుగోలుదారులకు 22ఏ నుంచి విముక్తి కల్పించారు. రిజిస్ట్రేషన్ చేసుకునేలా ఉత్తర్వులు జారీ చేశారు.

పదిరోజుల్లో రిజిస్ట్రేషన్ చేస్తాం

మామండూరు బాధితులకు పది రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేస్తామని తుడా చైర్మన్ దివాకర్‌రెడ్డి, వీసీ శుభం బన్సల్‌లు తెలిపారు. బుధవారం తుడా కార్యాలయంలో ప్లాట్ల కొనుగోలుదారులతో వారు సమావేశం నిర్వహించారు. తమ సమస్య పరిష్కరించి పెద్ద ఊరటనిచ్చిన చైర్మన్‌ను ఈ సందర్భంగా బాదితులు ఘనంగా సత్కరించారు.

మదినిండా.. మారుతి జెండా

● ఆంజనేయస్వామి జెండా ఉత్సవాలకు ముస్తాబవుతున్న గూడూరు


రూపుదిద్దుకుంటున్న ఆంజనేయస్వామి జెండా


గూడూరులో ఆంజనేయస్వామి జెండా గ్రామోత్సవం (ఫైల్ ఫొటో)

గూడూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): దసరా అనగానే మైసూరు తరువాత గుర్తుకు వచ్చేది గూడూరు. నవరాత్రులకు ఒక రోజు ముందుగానే ఇక్కడ జరిగే జెండా ఉత్సవాలు మరీ ప్రత్యేకం. విజయదశమి ముందు వచ్చే అమావాస్య నాడు జరిగే ఈ వేడుకను పట్టణ ప్రజలు వైభవోపేతంగా నిర్వహించడం ఆనవాయితీ. ఈసారి కూడా ఈనెల 21వ తేదీ రాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు జోరందుకున్నాయి.

ఇదీ జెండా వేడుక నేపథ్యం

గూడూరు ఏర్పడిన తొలినాళ్లలో అరిష్టాలు ప్రబలి వ్యాధులు విజృంభిస్తున్నాయని ప్రజలు భావించారు. ఆంజనేయస్వామిని పూజిస్తే కష్టాలు కడతేరుతాయని విశ్వసించారు. ఈక్రమంలోనే 77 ఏళ్ల క్రితం తొలిసారిగా బొడ్డుచౌక పాంతంలోని శక్తిరాయి వద్ద ఆంజనేయస్వామి జెండాను ప్రతిష్ఠించినట్లు చెబుతారు. జెండాకు ఆరు గజాల తెల్లని వస్త్రం వాడారు. దీనిపై సంజీవని పర్వతం తీసుకుని భూమిపై దిగుతున్న భంగిమలో ఆంజనీపుత్రుడి చిత్రాన్ని వేశారు. ఈజెండాను ఎనిమిది అడుగుల వెదురుకర్రకు అమర్చి విజయదశమి ముందు వచ్చిన అమావాస్యనాడు సాయంసంధ్యవేళ గ్రామోత్సవం నిర్వహించారు. ఈపూజల ఫలితంగా పట్టణంలో వ్యాధులు తగ్గుముఖం పట్టాయని జనం నమ్మి ఏటా ఆరోజుల ఆంజనేయస్వామి జెండా పండుగను వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

వీధివీధినా పోటాపోటీగా..


ప్రస్తుతం పట్టణ వీధులలో ఏర్పాటు చేస్తున్న విద్యుత్‌దీపాలంకరణ


కోనేటిమిట్టలో విద్యుద్దీపాలంకరణ (ఫైల్ ఫొటో)

పట్టణం విస్తరించింది. అదేతరహాలో పలు ప్రాంతాల్లో ఆంజనేయస్వామి జెండాలను ప్రతిష్ఠించడం మొదలైంది. ఇప్పుడు 40కి పైగా జెండాలేర్పడిన ఇక్కడ వీధుల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. కాలానుగుణంగా ఈ పతాకాన్ని రంగురంగులతో ఆకర్షణీయంగా తయారుచేస్తున్నారు. సంజీవని పర్వతాన్ని మోసుకువస్తున్న ఆంజనేయస్వామి చిత్రపటాన్ని ట్రాక్టరుపై ఘనంగా ఊరేగిస్తారు. మేళతాళాలు,సాంస్కృతిక కార్యక్రమాల నడుమ పోటాపోటీగా ఈ వేడుక జరుగుతోంది. ఊరేగింపు ముందు తెనాలిబ్యాండు, బేతాళ, కాంతార నృత్యాలు, జింగిరి మేళం, తప్పెట్లు, తాళాలు, కోలాటాలు, కేరళ బ్యాండు, తీన్‌మార్, బొట్టబొమ్మల అభినయం, పార్వతీమహిషాసురల యుద్ధనాట్యాలు, ఆకర్షణగా నిలుస్తాయి.జెండా ఉత్సవాలు ముగిసన మర్నాడు (ఈనెల 22న) నుంచి శరన్నవరాత్రుల నిర్వహణకు శ్రీకారం చుడతారు.ఈక్రమంలోనే జెండా పండగకు పట్టణ ప్రజలు సిద్ధమవుతున్నారు.

అరెస్టుకోసం భూమనకు ఉబలాటమెందుకు?

● తండ్రిని జైలుకు పంపేందుకు తనయుడి కుతూహలం ● చేసిన పాపాలకు శిక్ష తప్పదన్న కూటమి నేతలు



తిరుపతి, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): 'ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వైసీపీ నేతలైన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి మాదిరిగానే అరెస్ట్ అయిపోయి వారి అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మెప్పు పొందేందుకు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఉబలాట పడుతున్నారు. తన తండ్రిని అరెస్టు చేయించేందుకు కుమారుడు అభినయ్ కూడా కుతూహలంగా ఉన్నారు. సానుభూతి కోసం నాటకాలు ఆడినంత మాత్రాన భూమన కుటుంబాన్ని ప్రజలు నమ్మే పరిస్థితులు లేవు' అని యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ జి.నరసింహ యాదవ్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, ఏపీయూఐడీసీ డైరెక్టర్ ఊకా విజయ్ కుమార్, గంగమ్మ ఆలయ చైర్మన్ మహేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం వీరు మీడియాతో మాట్లాడారు. భూమన కుటుంబం అరెస్టు అవ్వాలని ఉద్దేశపూర్వకంగానే సోషల్ మీడియాలో రాద్ధాంతం చేశారన్నారు. శనీశ్వరుడి విగ్రహం వద్దకెళ్లి మహావిష్ణువు విగ్రహానికి అపచారం జరిగిందని, తిరుమల ప్రతిష్ఠతను దెబ్బతీస్తున్నారన్నారు. కాగా, శనీశ్వరుడి విగ్రహం వద్ద మంగళవారం జరిగిన విషయంపై ఎఫ్ఐఆర్ నమోదు కాకముందే తన తండ్రిని అక్రమంగా అరెస్టు చేసేస్తున్నారంటూ అభినయ్‌రెడ్డి చేసిన ప్రచారం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల్లో సానుభూతి పొందేందుకు పోస్టర్లూ సిద్ధం చేయడం విపరీత పోకడలకు నిదర్శమన్నారు. తండ్రిని అరెస్టు చేయించేందుకు కుమారుడికి ఎందుకు అంత తొందరో తెలియడం లేదన్నారు. ఇదంతా కూడా జగన్‌రెడ్డి మన్ననలు పొందేందుకే అని విశదీకరించారు. కాగా, మంగళవారం సాయంత్రం ఎఫ్ఐఆర్ నమోదైందన్నారు. గతంలో మీరు చేసిన అక్రమాలు, అన్యాయాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని, వీటిపై చట్టపరంగా భూమనపై చర్యలుంటాయన్నారు. భక్తుల కానుకలు, టీటీడీ నిధులను కాజేసిన చేసిన మిమ్మల్ని ఎందుకు వదిలి పెట్టాలని ప్రశ్నించారు. తిరుపతిలో అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ఘనత భూమన కుటుంబానిదన్నారు. తిరుమలలో నెయ్యి కల్తీకి పాల్పడటం, రూ600 కోట్లతో పనులకు టెండర్లు పిలిచి నచ్చినవారికిచ్చి కమీషన్లు తీసుకోవడం, స్మార్టు సిటీ నిధులు, టీడీఆర్ బాండ్ల కుంభకోణానికి పాల్పడటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వీటన్నింటికీ సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. అంతేకానీ అసత్య ప్రచారాలు, ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, అన్నింటికీ లెక్కలు తేలుస్తామని హెచ్చరించారు.

ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేయండి

● లండన్‌లో మంత్రి లోకేశ్‌కు పిచ్చాటూరు యువత విజ్ఞప్తి


మంత్రి లోకేశ్‌తో సోమపల్లి నందు

పుత్తూరు అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది విశాఖ కేంద్రంగా నవంబర్ 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు తరలిరావాలని మంత్రి లోకేశ్ పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. గ్లోబల్ పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం పలికేందుకు లండన్‌లోని పాల్‌మాల్ కన్వెన్షన్ వేదికగా ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - యూకే బిజినెస్ ఫోరం రోడ్ షో నిర్వహించాయి. టెక్ మహీంద్ర యూరప్ బిజినెస్ హెడ్ హర్షల్ అస్నానీ అనుసంధానకర్తగా వ్యవహరించిన కార్యక్రమంలో పిచ్చాటూరు సింగిల్‌విండో చైర్మన్ జయచంద్రనాయుడు తనయుడు సోమపల్లి నందు మాట్లాడారు. బంగళా గ్రామం నుంచి ఎన్‌హెచ్ 716బి చిత్తూరు- తచ్చూరు రోడ్డు అనుబంధంగా ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేయాలని కోరారు. ఈ పార్కు అభివృద్ధితో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ అంశంపై మంత్రి లోకేశ్ సానుకూలంగా స్పందించినట్లు నందు తెలిపారు. అనంతరం ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలను వివరించానని పేర్కొన్నారు. ఈ రోడ్ షోలో యూకే డిప్యూటీ హైకమిషనర్ సుజిత్ ఘోష్, ఐసీఐసీఐ బ్యాంక్ యూకే సీఈవో రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అండ్ ఎండీ అభిషిక్త్ కిశోర్, గ్లోబల్ ఫండ్, మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు, సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల ప్రతినిధులు, గంధమనేని కామేష్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు 'ఎర్ర' స్మగ్లర్లకు 22 నెలల జైలు

తిరుపతి(నేరవిభాగం), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): శేషాచలం అడవుల నుంచి ఎర్రచందనం తరలిస్తూ పట్టుబడిన నలుగురు స్మగ్లర్లకు 22 నెలల జైలు శిక్ష విధిస్తూ తిరుపతి జూనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బుధవారం తీర్పు చెప్పారు. రాయచోటి డివిజన్ పరిధిలోని పారెస్టు లైజన్ అధికారి అనిల్‌కుమార్ ఇచ్చిన సమాచారం మేరకు.. కేవీ పల్లె మండలం నూతన కాలువకు చెందిన ఎస్. రమణయ్య, ఎర్రి మల్లయ్య, శివ మల్లయ్య, ఎర్రావారిపాలెం మండలం ఉస్తికాయలపెంటకు చెందిన బి.మల్లికార్జున 2012లో సానిపాయి రేంజ్, దిన్నెల బీట్‌లో దాదాపు 31 ఎర్రచందనం దుంగలు అక్రమంగా తమిళనాడుకు తరలిస్తున్నారు. దీనిపై అందిన సమాచారంతో అప్పటి ఫారెస్టు బీట్ అధికారి సత్యనారాయణ, సిబ్బంది తనిఖీలు చేశారు. ఆ నలుగురు స్మగ్లర్లను పట్టుకుని కేసు నమోదు చేశారు. దీనిపై రాయచోటిలోని రిమాండ్‌కు తరలించారు. కేసు పూర్వాపరాలు విచారించిన తర్వాత ఈ కేసును తిరుపతికి బదిలీ చేశారు. ఏపీపీ శాంతి వాదనలు వినిపించగా, ఫారెస్టు లైజన్ అధికారి అనిల్‌కుమార్ సాక్ష్యాధారాలను కోర్టు ఎదుట హాజరుపరిచారు. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత నలుగురు స్మగ్లర్లకు 22 నెలల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.5000 చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శ్రీకాంత్ తీర్పు చెప్పారు.

లా విద్యార్థి ఆత్మహత్య


మృతిచెందిన ఆరోగ్య స్టీఫన్

తిరుపతి(నేరవిభాగం), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): న్యాయ విద్య చదువుతున్న విద్యార్థి భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం తిరుపతిలో చోటు చేసుకుంది. ఈస్ట్ సీఐ శ్రీనివాసులు తెలిపిన ప్రకారం.. తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారికి చెందిన మరియా వియ్యప్పన్ కుమారుడు ఆరోగ్య స్టీఫన్(28) తిరుపతిలోని ప్రైవేటు లా కళాశాలలో నాలుగో సంవత్సరం లా విద్య చదువుతున్నాడు. చెడు స్నేహాల కారణంగా మత్తు పదార్థాలకు బానిసయ్యాడు. మానసిక ఒత్తిడితో తరచూ తాను చనిపోతున్నానంటూ తల్లిదండ్రులకు మెసేజ్‌లు పెట్టేవాడు. 10 రోజుల క్రితం సోదరుడికి ఇదే రకమైన మెసేజ్ పెట్టాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు అతని ఫోన్ లిఫ్ట్ చేయడం, మెసేజ్‌లను పట్టించుకోవడం మానేశారు. మంగళవారం సాయంత్రం హాస్టల్ భవనంలోని ఐదో అంతస్తులో కూర్చుని మద్యం తాగడం తోటి విద్యార్థులు గమనించారు. తెల్లవారుజామున హాస్టల్ భవనం నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. వార్డెన్ సమాచారం మేరకు ఈస్ట్ సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ మహబూబ్ బాషా ఘటనా స్థలికి చేరుకుని విద్యార్థులను విచారించారు. మద్యానికి బానిసకావడం, తల్లిదండ్రులు దూరం పెట్టడంతో ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని విద్యార్థులు చెప్పారు. మృతదేహాన్ని తిరుపతి రుయాకు తరలించి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

● మోదీ జన్మదినం సందర్భంగా

75 మంది నేతల రక్తదానం


రక్తదానం చేస్తున్న బీజేపీ నేతలు

తిరుపతి(ఉపాధ్యాయనగర్), సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినం సందర్భంగా బుధవారం తిరుపతిలోని బీజేపీ కార్యాలయంలో 75 మంది నేతలు రక్తదానం చేశారు. స్విమ్స్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అక్టోబరు 2వ తేదీ వరకు అనేక సేవా కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి తెలిపారు. రెండు వారాల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొనాలని జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాసులు కోరారు. అనంతరం పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. టీటీడీ సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, నాయకులు జల్లి మధుసూదన్, మునికృష్ణయ్య, నరేష్, బాలాజీ పాల్గొన్నారు.

ఫేక్ పోస్టులతో మనోభావాలు దెబ్బతీయొద్దు: టీడీపీ



తిరుపతి, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి) : రాజకీయంగా ఎదగాలనుకునే మహిళలను టార్గెట్ చేస్తూ కొందరు సోషల్ మీడియాలో ఫేక్ పోస్టులతో మనోభావాలు దెబ్బతీయొద్దని ఏపీజీబీసీ చైర్‌పర్సన్ సుగుణమ్మ కోరారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. జాతీయ మహిళా సాధికారత సదస్సులో తీర్మానానికి భిన్నంగా కొందరు.. మహిళలు రాజకీయంగా ఎదుగుతుంటే కించపరుస్తూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. 2019లో వైసీపీ హవాలో కూడా తాను ఓడిపోలేదని, పోస్టల్ బ్యాలెట్ ద్వారా కుట్రలు చేసి ఓడించారని పలుసార్లు చెప్పానన్నారు. కరుణాకర్‌రెడ్డికి పార్టీని తాకట్టు పెట్టానని తనపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరామన్నారు. సమావేశంలో టీడీపీ నేతలు డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, చినబాబు, బుల్లెట్ రమణ, నూరా సుధాకర్ రెడ్డి, కోడూరు బాలసుబ్రమణ్యం, డీజే కృష్ణ యాదవ్, పుష్పావతి, మన్యం శ్రీనివాసులు, మునిశేఖర్ రాయల్, బీజీ ఆనంద్ యాదవ్, విశ్వనాథం, రజనీకాంత్ నాయుడు, అనిత, హేమావతి, రజిని, కల్పన, జయంతి తదితరులు పాల్గొన్నారు.

పూడి వద్ద రిసార్టుల నిర్మాణం

తడ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరిచే దిశగా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు ముందడుగు పడుతోంది. పులికాట్ తీర ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. తడ మండలం పూడి వద్ద పర్యాటకులను ఆకర్షించేలా రిసార్ట్‌ల నిర్మాణం చేపట్టేందుకు క్లబ్ మహేంద్ర సంస్థ ముందుకొచ్చింది. గ్రామ సర్వే నెంబరు 111లో సుమారు 20 ఎకరాల్లో రిసార్ట్‌లను నిర్మిస్తామని ప్రభుత్వాన్ని సంప్రదించింది. ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో రెవెన్యూ అధికారులు క్లబ్ మహేంద్రకు భూములు అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం జేసీ ఆధ్వర్యంలోని అధికారుల బృందంతో క్లబ్ మహేంద్ర ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి. వన్యప్రాణి విభాగం అధికారుల నుంచి ఎటువంటి అభ్యంతరాలు రాకపోవడంతో త్వరలోనే రిసార్ట్‌ల నిర్మాణం చేపట్టే అవకాశం ఉందని, పర్యాటక రంగ అభివృద్ధికి ఇది దోహదం చేస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

అనుమానాస్పదస్థితిలో బాలుడి మృతి


లోకేష్ మృతదేహం

నాయుడుపేట టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పిచ్చిరెడ్డితోపులో అనుమానాస్పద స్థితిలో బాలుడు మృతి చెందాడు. పిచ్చిరెడ్డి తోపులో నివాసం ఉంటున్న వెంకటకృష్ణ, తులసీ దంపతులు కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఇటీవల తులసి ఓ ప్రైవేట్ కర్మాగారంలో పనిలో చేరగా, వెంకటకృష్ణ ట్రాక్టర్ డ్రైవర్‌గా వెళ్తున్నాడు. బుధవారం ఉదయం వీరిద్దరూ పనులకు వెళ్లారు. రాత్రి ఏడు గంటల సమయంలో ఇంటికి వచ్చిన వెంకటకృష్ణ కుమారుడు లోకేష్(7) వరండాలో అచేతనంగా పడి ఉండడం గమనించాడు. వెంటనే నాయుడుపేట ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే బాలుడు మృతి చెంది ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. బాలుడు నోట్లో నురగ వచ్చి ఉండడంతో లోకేష్ మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

వేంకటేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకం


స్వామివారికి పట్టు వస్త్రాలను తీసుకువెళ్తున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులు

తడ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని వాటంబేడు గ్రామంలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయ కుంభాభిషేకం వేడుకలు బుధవారం ముగిశాయి. ఉదయం గోపూజ, స్వామివారికి విశేష పూజలు, కుంభాభిషేకం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఆలయ శిఖర కలశాలను అభిషేకించారు. మధ్యాహ్నం అన్నదానం జరిగింది. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, పార్థసారథి దంపతులు స్వామివార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన శ్రీధర్, టీడీపీ నాయకులు బొమ్మన పళణి, మాధవ నాయుడు, జయరామయ్య, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై మహిళలకు అవగాహన

సూళ్లూరుపేట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రిలో బుధవారం నారీశక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబమంతా బాగుటుందని, అందువల్లే నారీశక్తి కార్యక్రమంలో ఆరోగ్యంపై మహిళలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఆస్పత్రిలోని వార్డులను పరిశీలించి అక్కడ రోగులతో మాట్లాడి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్, ఏఎంసీ చైర్మన్ రమేష్, సొసైటీ అధ్యక్షుడు బాలచంద్ర కిషోర్, హెచ్‌డీసీ కమిటీ సభ్యులు హనుమంతరావు, సరిత, టీడీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, మాధవ నాయుడు, అలవల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు ఈ-పోస్ యంత్రాల అందజేత

వాకాడు, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని సివిల్ సప్లయ్ కార్యాలయంలో బుధవారం కొత్త ఈ-పోస్ యంత్రాలను వాకాడు, కోట, చిట్టమూరు మండలాల తహసీల్దార్లు ఇక్బాల్ సయ్యద్, జయజయరావు, నరేష్ పంపిణీ చేశారు. వాకాడు తహసీల్దారు ఇక్బాల్ సయ్యద్ మాట్లాడుతూ వాకాడు మండలానికి 30, కోట మండలానికి 31, చిట్టమూరు మండలానికి 33 కొత్త ఈ-పోస్ యంత్రాలను అందజేసి, పాతవాటిని తిరిగి తీసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అఖిల్ యాదవ్, సివిల్ సప్లయ్ గోదాము డీటీ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా క్రీడా పోటీలు


లాంగ్‌జంప్ పోటీల్లో విద్యార్థులు

కోట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): కోటలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ గేమ్స్‌లో రెండో రోజు బుధవారం బాలుర విభాగంలో క్రీడా పోటీలు హోరాహోరీగా సాగాయి. ఎంఈవోలు శిరీషా, మస్తానయ్య పర్యవేక్షణలో అండర్14, అండర్ 17విభాగాల్లో లాంగ్‌జంప్, షార్ట్‌పుట్, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. లాంగ్‌జంప్ 14 బాలుర విభాగంలో చిట్టేడు ఉన్నత పాఠశాలకు చెందిన చెంచు మణికంఠ, అండర్17 విభాగంలో విష్ణువర్ధన్ మొదటి స్థానం సాధించారు.

రైతులకు సేవలందించడమే బాధ్యత


సమావేశంలో మాట్లాడుతున్న ఉయ్యాల ప్రవీణ్‌కుమార్

నాయుడుపేట టౌన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతులకు సేవలందించడమే బాధ్యతగా భావించి పనిచేస్తానని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్‌గా నియమితులైన ఉయ్యాల ప్రవీణ్‌కుమార్ అన్నారు. బుధవారం కార్యాలయంలో ఏఎంసీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం తేదీ నిర్ణయంపై చర్చించారు. నిర్వహించారు. అనంతరం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ త్వరలోనే పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయబోతున్నట్లు తెలిపారు. తమకు ఏఎంసీ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీకి రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు అంకయ్య, కృష్ణయ్య, సుధాకర్, గోపీ, కోటేశ్వరరావు, పవిత్రారెడ్డి, కన్నెమ్మ, సుజాత, కేశవరెడ్డి, వేణెయ్య, బాబు, కస్తూరమ్మ, భాస్కర్, సుబ్రహ్మణ్యంరెడ్డి, సౌమ్య, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

తడ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ జయంతిని సందర్భంగా బుధవారం బోడిలింగాలపాడు వద్ద ఉన్న కాళికామాత ఆలయంలో విశ్వకర్మ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు పరంధామ ఆచారి, నాయకులు బాబు, అర్ముగం, కృష్ణమూర్తి, రమేష్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

షార్‌లో...

సూళ్లూరుపేట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో బుధవారం షార్ ఎంప్లాయూస్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో షార్ ఎంప్లాయూస్ ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఏబీవీపీ కమిటీ ఎంపిక

గూడూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక కేశవ నిలయంలో ఏబీవీపీ సమావేశం బుధవారం నిర్వహించారు. పట్టణ నూతన కమిటీని ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మల్లికార్జున్, శివచరణ్, హాసిని, యక్షిత, విఘ్నేష్, శశిధర్, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

బాలాయపల్లి ఎంపీడీవోగా నారాయణ



బాలాయపల్లి, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): బాలాయపల్లి ఎంపీడీవోగా దాసరి నారాయణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా మనుబోలు మండలం డిప్యూటీ ఎంపీడీవోగా ఉన్న ఆయన పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు.

చిట్టమూరు ఎంపీడీవోగా ఉమామహేశ్వరరావు

చిట్టమూరు, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): చిట్టమూరు ఎంపీడీవోగా ఉమామహేశ్వర రావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. వాకాడు డిప్యూటీ ఎంపీడీవోగా ఉన్న ఆయన పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు చిట్టమూరు ఎంపీడీవోగా పనిచేస్తున్న మనోహర్ గౌడ్ చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరుకు బదిలీపై వెళ్లారు. ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన ఉమామహేశ్వర రావును, బదిలీపై వెళ్లిన మనోహర్‌గౌడ్‌ను సిబ్బంది సన్మానించారు.


ఉమామహేశ్వరరావునును సన్మానిస్తున్న మనోహర్ గౌడ్, సిబ్బంది



అధ్వానంగా ఉన్న కోటపోలూరు రోడ్డు - గుంతల రోడ్డులో కోట-వాకాడు బస్సు ప్రయాణం

అధ్వాన రహదారులు... అవస్థల ప్రయాణం

సూళ్లూరుపేట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట మండలంలో పలు గ్రామాల రహదారులు అధ్వానంగా ఉన్నాయి. వర్షమొస్తే చాలు దారంతా వర్షపునీరు నిలబడి పెద్దపెద్ద గోతులు ఏర్పడుతున్నాయి. సూళ్లూరుపేట నుంచి కోటకు వెళ్లే ప్రధాన రహదారిలో కోటపోలూరు వద్ద దాదాపు రెండు కిలో మీటర్ల మేర రోడ్డు గోతులమయంగా ఉంది. ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలు వెళ్లాలన్న సాహసం చేయాల్సి వస్తోంది. అదేవిధంగా సూళ్లూరుపేట నుంచి తడ మండలం వాటంబేడుకు వెళ్లే రోడ్డు పలుచోట్ల గోతులు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. గొల్లుములువు రైల్వే గేటు వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో నిలిచిన వర్షపునీటితో వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కోటపోలూరు ప్రధాన రోడ్డు గ్రామం నుంచి తూర్పు హరిజనవాడ ఆబాక రోడ్డు వరకు మరీ అధ్వానంగా ఉంది. రాత్రివేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారు. ఈ మార్గంలో గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు పనుల నిమిత్తం సూళ్లూరుపేటకు వచ్చి పోతుంటారు. వర్షమొస్తే గుంతల్లో నీరు నిలబడి ప్రయాణం నకరప్రాయంగా మారుతోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.


వాటంబేడు రోడ్డులో రైల్వేగేటు వద్ద గుంతల్లో వర్షపునీరు

ప్రశాంత వాతావరణంలో జెండా ఉత్సవాలు జరుపుకోవాలి

గూడూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రశాంత వాతావరణంలో అంజనేయస్వామి జెండా ఉత్సవాలను జరుపుకోవాలని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక రోటరీభవన్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో జెండా ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మైసూరు తరువాత గూడూరులోనే దసరా ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం అనవాయితీగా వస్తోందన్నారు. ఈ ఉత్సవాల్లో ఎటువంటి గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా జరుపుకునేందుకు అధికారులకు సహకరించాలన్నారు. డీఎస్పీ గీతాకుమారి మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరగనున్న అంజేయస్వామి జెండా ఊరేగింపులో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు చేపడుతామన్నారు. భక్తిశ్రద్ధలతో జెండా ఉత్సవాలను నిర్వహించుకునేలా సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసీల్దారు ప్రసాద్, సీఐలు శేఖర్‌బాబు, కిషోర్‌బాబు, శ్రీనివాస్, ఎక్సైజ్ ఎస్ఐ మహేష్, విద్యుత్‌శాఖ ఏఈ ఏడుకొండలు, ఆరికట్ల మస్తాన్ నాయుడు, అబ్దుల్‌రహీం, బిల్లు చెంచురామయ్య, వెంకటేశ్వర్లురాజు, చంద్రమౌళి, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్, వేదికపై డీఎస్పీ గీతాకుమారి

డీఎస్సీ ఫలితాల్లో హనుమంతరావు ప్రతిభ



గూడూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాల్లో జిల్లా ఓజిలి మండలం ఆర్మేనిపాడు గ్రామానికి చెందిన హనుమంతరావు స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్‌లో ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు సాధించాడు. హనుమంతరావు తల్లిదండ్రులు శ్రీనివాసులు, గురవమ్మ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గూడూరులో నివాసముంటున్న హనుమంతరావు పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేసేవాడు. పదో తరగతి వరకు ఓజిలిలో చదివిన హనుమంతరావు డిగ్రీ, ఎమ్మెస్సీ, ఎంఈడీ గూడూరులో పూర్తి చేశారు.

తైక్వాండో పోటీల్లో ప్రతిభ


క్రీడాకారులతో కోచ్ పవన్

నాయుడుపేట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో బుధవారం జిల్లా రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు నిర్వహించారు. అండర్17 బాలికల విభాగంలో నాయుడుపేటకు చెందిన జి.దీపిక, డి.అక్షాయిని, అండర్14 బాలుర విభాగంలో చార్లెస్ చంద్రహాస్, ధనీష్‌నాయక్, అండర్14 బాలికల విభాగంలో పి.పూజిత ప్రతిభ చూపినట్లు కోచ్ పవన్‌కుమార్ తెలిపారు.

ఇరిగేషన్ కార్యాలయ ప్రారంభం

సూళ్లూరుపేట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట పట్టణంలోని శ్రీహరికోట రోడ్డులో డీవీఎస్ కాలనీ వద్ద రూ.39 లక్షలతో నూతనంగా నిర్మించిన ఇరిగేషన్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇన్నాళ్లు ఇరిగేషన్ కార్యాలయం లేక అధికారులు చెంగాళమ్మ ఆలయానికి చెందిన కాటేజీల్లో ఉంటూ విధులు నిర్వహించేవారని, ప్రస్తుతం సొంత భవనం నిర్మించి తన చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, సొసైటీ అధ్యక్షుడు బాలచంద్ర కిషోర్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్‌రెడ్డి, దువ్వూరు మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్చువల్ ల్యాబ్ ప్రారంభం

గూడూరు అర్బన్, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం వర్చువల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవిప్రసాద్ మాట్లాడుతూ వర్చువల్ ల్యాబ్ వల్ల విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెరుగుతుందన్నారు. ఇది భవిష్యత్తులో కొత్త ఆవిష్కరణలను చేపట్టేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో శివంయాదవ్, షాణికుమార్, శక్తిమురుగన్, మంజులమ్మ, దత్తాత్రేయశర్మ, విశ్వక్సేనారెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

డక్కిలి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెంబులూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెరుకూరు చెన్నయ్య మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. బుధవారం ఆయనను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. అలాగే ఇటీవల బదిలీపై వెళ్లిన మరో ఉప్యాధ్యాయుడు మల్లిఖార్జునవావును కూడా గ్రామస్తులు సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు పాయశం గోపాల్, పొట్టా మునెయ్య, విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

గూడూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక అమ్మదయ వృద్ధాశ్రమంలో బీజేవైఎం ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి మనోజ్‌కుమార్, చిన్నా, వసంత్, చైతన్య, యశ్వంత్, కిరణ్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా స్థానిక సరస్వతీ శిశుమందిరంలో ఎస్వీరత్నం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీకంటి రామమోహన్‌రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు.

దుప్పట్లు, ఆహార పొట్లాల అందజేత

గూడూరు అర్బన్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రధాని మోదీ పుట్టినరోజు సందర్భంగా భారత్ వికాస్ పరిషత్ సౌత్ ఇండియా ఉపాధ్యక్షుడు కంకణాల పెంచల నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సంగం థియేటర్ సెంటర్‌లో కేక్ కట్ చేశారు. పేదలకు దుప్పట్లు, ఆహార పొట్లాలను అందజేశారు.

ఎన్‌బీకేఆర్‌లో ముగిసిన వర్క్‌షాపు

కోట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని విద్యానగర్ ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజులపాటు జరిగిన వర్క్‌షాపు బుధవారం ముగిసింది. ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో త్రిషాషా ప్రయతీష్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సూరత్‌కల్ నిట్ సహకారంతో ఆర్‌టీఎల్ కోడింగ్, ఎఫ్‌పీజీఏ బేసిడ్ డిజైన్ ఫ్రమ్ ఫండమెంటల్స్ టూ ఇంప్లిమెంటేషన్ అనే అంశాలపై విద్యార్థులకు వర్క్‌షాపు నిర్వహించారు. నిట్ ప్రొఫెసర్ శ్రీహరి మాట్లాడుతూ ఇలాంటి వర్క్‌షాపుల వల్ల విద్యార్థులు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చన్నారు. ప్రస్తుత టెక్నాలజీ రంగంలో ఆర్‌టీఐ కోడింగ్, డిజైన్ వంటి అంశాలు అత్యంత ప్రాధాన్యం కలిగి ఉన్నందున, విద్యార్థులు తమ పరిజ్ఞానాన్ని విస్తరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కరు ఆత్మహత్య

ఓజిలి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఓజిలి మండలం సగుటూరుకు చెందిన కలపాటి రోహిణి (26) బుధవారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు పెద్దపరియ పీహెచ్‌సీలో సగుటూరుకు ఆశా వర్కరుగా పనిచేస్తోంది. ఆమెకు భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబంలో వివాదాల కారణంగా మనస్తాపానికి గురై ఉరివేసుకున్నట్లు తెలిసింది. దీనిపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

ఐటీఐలో జాబ్‌మేళా

తడ, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): స్థానిక ఐటీఐలో జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జాబ్‌మేళా జరిగింది. 237 మంది హాజరుకాగా, 133 మందికి వివిధ పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు లభించాయి. జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి లోకనాథం మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకోసారి సూళ్లూరుపేట నియోజకవర్గంలో జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు.

సూరప్పకశం తుడా ప్లాట్లకు అనూహ్య స్పందన
24 వరకు వేలం పొడిగింపు

తిరుపతి, సెప్టెంబరు17(ఆంధ్రజ్యోతి): రేణిగుంట - తిరుచానూరు హైవే సమీపంలో సూరప్పకశం వద్ద శ్రీపద్మావతి నగర్ లేఔట్‌లో ప్లాట్లకు సంబంధించి 13వ విడత ఈ-వేలానికి విశేష స్పందన లభించింది. 103 ప్లాట్లు అమ్మకం జరిగి సుమారు రూ37.80కోట్లకు పైగా తుడాకు ఆదాయం లభించింది. దీంతో బుధవారంతో ముగిసిన ఈ-వేలంను 24వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ శుభం బన్సల్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తుడా కార్యదర్శి డాక్టర్ ఎన్.వి.శ్రీకాంత్‌బాబు విజ్ఞప్తి చేశారు. ఆసక్తి కలిగినవారు రూ.వెయ్యి చెల్లించి తుడా వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుందని తుడా భూసేకరణ అధికారి ఎస్.సృజన తెలిపారు. ఎల్‌ఐజీ ప్లాట్లకు రూ50వేలు, ఎంఐజీ ప్లాట్లకు లక్ష, హెచ్‌ఐజీ ప్లాట్లకు రూ2లక్షలు ఈఎండీ చెల్లించి, ప్లాట్ నెంబర్ల ప్రకారం సంబంధిత తేదీలలో వేలంలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

ఇద్దరు స్మగ్లర్ల అరెస్టు
10 ఎర్రచందనం దుంగల స్వాధీనం

తిరుపతి, (మంగళం) సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా కేవీ బావి అటవీ ప్రాంతంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు స్మగ్లర్లను అరెస్టు చేశారు. ఆర్ఐ సాయిగిరిధర్, ఏఆర్ఎస్ఐ మహేశ్వర నాయుడు బృందం స్థానిక ఎఫ్‌బీవో నాగేశ్వరనాయక్‌తో కలసి కోడూరు పరిధిలోని కేవీబావి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. బుధవారం తెల్లవారుజామున నొక్కోడి గుండం వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. చుట్టుముట్టి ఇద్దరిని పట్టుకోగలిగారు. మిగిలిన వారు తప్పించుకున్నారు. 10 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారు తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.


ఎర్రచందనం దుంగలు, స్మగ్లర్లతో అటవీశాఖ అధికారులు

విస్తృతంగా సేవా కార్యక్రమాలు


రక్తదానం చేస్తున్న ఎద్దల నరేంద్రరెడ్డి, బీజేపీ కార్యకర్తలు

పెళ్లకూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎద్దల నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా తాళ్వాయిపాడు గ్రామంలోని బీజేపీ కార్యాలయం నుంచి పెళ్లకూరు వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. చిల్లకూరు వడ్డిపాలెంలోని చండికాపరమేశ్వరి ఆలయంలో మోదీ పేరిట ప్రత్యేక పూజలు చేశారు. పెళ్లకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. రోగులకు రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం యువతతో కలిసి నరేంద్రరెడ్డి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు కలిచేటి నరసింహులు, చిల్లకూరు పీఏసీఎస్ డైరెక్టర్ ఎద్దల రామకృష్ణారెడ్డి, గోగుతోటి మురళి, సోదవరం బాలకృష్ణ, మద్దాల వీరయ్య, రమణ, భరత్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

సూళ్లూరుపేట, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలోని టీడీపీ కార్యాలయం వద్ద బుధవారం వేనాటి సోదరుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వేనాటి సురేష్‌రెడ్డి తనయుడు సాయి స్మరణ్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో వేనాటి జనార్దనరెడ్డి, గండవరం రమేష్‌రెడ్డి, మునిరాజా, వేనాటి మహేష్ రెడ్డి, సుమంత్‌రెడ్డి, చంద్రయ్య, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

వాకాడు, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముట్టెంబాక గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను బుధవారం డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు. ఉపాధి కూలీలను సిబ్బంది ప్రోత్సహించి సకాలంలో పనికి వచ్చేలా చూడాలన్నారు. అనంతరం కూలీల హాజరు పట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో విజయమ్మ పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

గూడూరు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛోత్సవ్-స్వచ్ఛాతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలకు గొడుగులు
ఊరేగింపు ప్రారంభించిన గవర్నర్
ఉత్తర చెన్నైలో మార్మోగిన గోవిందనామస్మరణ


తిరుపతి గొడుగుల ఊరేగింపు

ప్యారిస్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): తిరుమల బ్రహ్మోత్సవాల కోసం చెన్నై నుంచి గొడుగులు బయలుదేరాయి. తిరుక్కుడై సేవా సమితి ట్రస్టు, విశ్వహిందూ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం ఫ్లవర్ బజార్ నుంచి గొడుగులు తిరుమలకు కదిలాయి. గవర్నర్ ఆర్ఎన్ రవి ఈ ఊరేగింపును ప్రారంభించారు. 21గొడుగులతో చెన్నకేశవపెరుమాళ్ ఆలయం నుంచి మంగళవాయిద్యాలు, భక్తుల గోవిందనామ స్మరణ మధ్య కదిలిన ఈ ఊరేగింపు ఎన్ఎస్సీ బోస్ రోడ్డు, వాల్‌టాక్స్ రోడ్డు, చూళై హైరోడ్డు, అవధాన పాపయ్య రోడ్డు, వడమలైపిళ్లై వీధి, చెల్లప్ప వీధి, కున్నూరు హైరోడ్డు, అయనావరం అంబత్తూరు, ఆవడి, తిరువళ్లూరు, పుత్తూరు మీదుగా ఈనెల 21 ఆదివారం ఉదయం తిరుమల చేరుకుంటుందని నిర్వాహకులు తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు


రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ

బుచ్చినాయుడుకండ్రిగ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని డీఎస్పీ నరసింహ మూర్తి ఆదేశించారు. మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌ను బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేసులు వివరాలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరు ఆరా తీశారు. అనంతరం జనరల్ డైరీ, కేసుల డైరీ, కోర్టు క్యాలెండర్‌ను పరిశీలించి సూచనలు చేశారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నేరస్తులు, అనుమానితుల కదిలికలపై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి, మత్తుపదార్థాల రవాణాపై ఉక్కుపాదం మోపాలన్నారు. పోలీసుస్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులను నిష్పక్షపాతంగా విచారించాలన్నారు. సీఐ తిమ్మయ్య, ఎస్ఐ విశ్వనాథనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం గర్వించదగ్గ నేత మోదీ

సత్యవేడు, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత నేత ప్రధాని నరేంద్రమోదీ అని బీజేపీ మండల అధ్యక్షుడు బాలాజీ పేర్కొన్నారు. బుధవారం మోదీ 75వ జన్మదినం సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. మోహన్‌బాబు, వెంకటేశ్వర్లు, నరేంద్రరెడ్డి, శ్రీకాంత్, రవి, రాజాశెట్టి, పార్థసారథి, గిరిధర్, భువనేష్ తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం (ఆంధ్రజ్యోతి): పట్టణంలో బీజేపీ మండల అధ్యక్షుడు డిల్లీ రాయల్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడులకను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం అన్నదానం చేశారు. పురుషోత్తం, సిద్దులయ్య, తడ శ్రీనివాసులు, మునిభూషణమ్మ, భారతమ్మ, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం (ఆంధ్రజ్యోతి): మోదీ 75వ జన్మదినం సందర్భంగా కేవీబీపురంలో బీజేపీ మండల అధ్యక్షుడు నాలి బాబుయాదవ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. దేశం కోసం మోదీ తన జీవితాన్ని అంకితం చేసారని కొనియాడారు. అనంతరం అన్నదానం చేశారు. రామాంజులు నాయుడు, గోపినాధరెడ్డి, పావని, థామస్, సురేస్‌రెడ్డి, అఖిల్ పాల్గొన్నారు.

పుత్తూరు వార్తలు

రాయితీపై ఉల్లిపాయల విక్రయం


ఉల్లిపాయలు విక్రయిస్తున్న నాయకులు

పుత్తూరు టౌన్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మామిడి కాయల మార్కెట్ యార్డులో బుధవారం ఉదయం 10 గంటలకు రాయితీపై ఉల్లిపాయలను విక్రయించారు. కిలో రూ.10 లెక్కన పంపిణీ చేసినట్లు వ్యవ సాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు గణేష్ తెలి పారు. 5400 కిలోల ఉల్లిపాయలు వచ్చాయని ఆలయ తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమి టీ డైరక్టర్లు బాబునాయుడు, రమేష్, ఉమా శంకర్‌రెడ్డి, రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముగరెడ్డి, యార్డు కార్యదర్శి తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

అంగీకార్ బ్రోచర్ ఆవిష్కరణ


బ్రోచర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే భాను

పుత్తూరు అర్బన్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ 2.0 భాగంగా అంగీకార్ బ్రోచర్‌ను ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ఆవిష్కరించారు. పుత్తూరు సబ్ డివిజన్ ఆధ్వర్యంలో పీఎంఏవై 2.0 పథకం ప్రారంభించి సంవత్సరమైనా సందర్భంగా పీఎంఏవై ఆవాస్ దివస్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పీఎం సూర్యఘర్ వంటి పథకాలను లబ్ధిదారులకు చేరవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ సంస్థ, టిడ్కో అధికారులు పాల్గొన్నారు.

ప్రసన్న వెంకన్న ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం


పవిత్రాల ప్రతిష్ఠలో వేదపండితులు - స్వామిఅమ్మవార్లకు స్నపన తిరుమంజనం

వడమాలపేట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని అప్పలాయగుంటలో కొలువై ఉన్న ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు పవిత్రోత్సవాలను నిర్వహించనున్నారు. బుధ వారం వేకువజామున స్వామిఅమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాల సేవ, అర్చన నిర్వహించారు. అనంతరం యాగశాలలో వైదిక, హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. పద్మావతి, ఆండాల్ సమేత ప్రసన్న వేంకటేశ్వరుడికి వైభవంగా స్నపన తిరుమంజనం గావించారు. సాయంత్రం ఉభయ దేవేరులతో శ్రీవారిని విశేషంగా అలంకరించి తిరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు. భక్తులు నారికేళ, కర్పూర నీరాజనాలు సమర్పించారు. రాత్రి యాగశాలలో హోమం, వైదిక కార్యక్రమాలు, పవిత్రాల ప్రతిష్ఠ నిర్వహించారు.

మోదీ జన్మదిన సేవా పక్షోత్సవాలను జయప్రదం చేయండి


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న నిషిధరాజు

పుత్తూరు, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలు బుధ వారం పట్టణంలోని హిమజ డిగ్రీ కళాశాలలో మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిధ రాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అక్టోబరు 2వ తేదీ గాంధీ జయంతి వరకు పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. 75మంది విద్యార్థులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. శ్రీధర్, హరి, భువనేశ్వరి, కేశవులు, ప్రకాష్, సుధాకర్, పొన్నప్ప, మనివణ్ణన్, రాములు పాల్గొన్నారు. మరో వర్గం ఆధ్వర్యంలో శివాలయంలో పూజలు, దివ్యాంగులకు పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. గిరిప్రసాద్, చెన్నకేశవ, కోటకొండ బాబు, మేకల సుబ్రమణ్యం, హరి పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యవంతంగా ఉండాలి

వడమాలపేట, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): మహిళలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యావంతంగా ఉండాలని మండల వైద్యాధికారి సందీప్ చెప్పారు. కేంద్రప్రభుత్వం స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా పలు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గీతాంజలి, సీహెచ్ఓ పురుషోత్తం రెడ్డి, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు జట్ల ఎంపిక


హోరాహోరీగా ఖోఖో పోటీ

పుత్తూరు, సెప్టెంబరు 17(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లాస్థాయి పోటీలకు ఉత్తమ ప్రదర్శనను నిర్వహించిన క్రీడాకారులను ఎంపిక చేశామని మండల కోఆర్డినేటర్ గోపీ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండల స్థాయిలో అండర్ 14, 17 బాలబాలికలను ఖోఖో, బ్యాడ్మింటన్, యోగా పోటీలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పీడీలు జయప్రకాష్, మోహన్, గుర్రప్ప, వేలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి సత్యవేడు

20న శ్రీవారి గొడుగుల ఊరేగింపు

నారాయణవనం, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): ఈనెల 24వ తేదిన తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా మండలంలో శ్రీవారి గొడుగులు ఊరేగింపు ఈనెల 20న జరుగుతుందని ఆర్ఎస్ఎస్ కార్యకర్త సుందరమూర్తి, వీహెచ్‌పీ నాయకులు రామలింగం, తనిగవేలు తెలిపారు.

వెంకన్నపై రాజకీయం మహాపాపం


సమావేశంలో మాట్లాడుతున్న ఉమేష్‌రావు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తిరుమల వెంకన్నపై రాజకీయం చేయడం మహా పాపమని టీడీపీ బీసీ విభాగ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఉమేష్ రావు హితువు పలికావు. టీటీడీ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి వ్యాఖలను బుధవారం స్థానిక టీడీపీ నాయకులు మీడియా సమావేశంలో ఖండించారు. ఈ సందర్భంగా ఉమేష్‌రావు మాట్లాడుతూ.. శనీశ్వరుడికి విష్ణుమూర్తికి తేడా తెలియని నాస్తికుడు కరుణాకర రెడ్డి రాజకీయ లబ్ధికోసం మొసలి కన్నీరు కారుస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎవరో ప్రైవేటు వ్యక్తులు చేయించుకున్న శనీశ్వర స్వామి విగ్రహం బాగా రాలేదని వదిలి వెళ్లిపోతే సంబంధం లేని టీటీడీపై అభాండాలు వేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. భూమన చైర్మన్‌గా వ్యవహరించిన సమయంలో కూడా ఆ విగ్రహం అక్కడే ఉన్నా పట్టించుకోకుండా... ఇప్పుడు రాద్ధాంతం చేయడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనమన్నారు. టీటీడీపై అసత్య ప్రచారం చేసే వారిపై కేసు నమో దు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో వన్నియకుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ బీమాల భాస్కర్ ముదిరాజ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, నాయకులు మురళీనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తొట్టంబేడు మండలంలోని పెద్దకన్నలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి స్కూల్ గేమ్స్‌ను ఎంఈవో భారతి ప్రారంభించారు. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడానికి క్రీడలు దోహదపడతాయన్నారు. అనంతరం విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, చెస్, యోగ, బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించారు. తొట్టంబేడు, బోనుపల్లి, పెద్ద కనపర్తి, పిల్లలేడు, ఈఎస్ పాళ్యం, గుండెలుగుంట, పెద్ద కన్నలి పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

- శ్రీకాళహస్తి పట్టణంలోని ఆర్వీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి యోగ, చెస్ పోటీలను నిర్వహించారు. అండర్ 14, 17 విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీలను ఎంఈవో భువనేశ్వరి ప్రారంభించారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి కిషోర్, మండల కోఆర్డినేటర్ జేమ్స్, ఎంఈవో 2 బాలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, పీడీలు రమణ, వెంకట ముని, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా ఏకాదశి ఉత్సవం



నారాయణవనం, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): నారాయణవనం పట్టణంలో కొలువై ఉన్న పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరుడి ఆలయంలో బుధవారం ఏకాదశి సందర్భంగా సాయంత్రం ఉభయ నాంచారులతో వెంకన్న తిరుచ్చి వాహనంపై మాడ వీధుల్లో విహరించారు. ఉదయం స్వామి అమ్మవార్లను సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్యపూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పుష్పాలతో, స్వర్ణాభరణాలతో అలంకరించి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక అర్చనలు చేపట్టారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వెంకన్నను తిరుచ్చి వాహనంపై అధిష్ఠింపజేసి ఊరేగించారు.

ఆయిల్‌పాం సాగుతో స్థిరమైన ఆదాయం

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పాం సాగుతో రైతులకు రెండు దశాబ్దాలకు పైగా స్థిరమైన ఆదాయం చేకూరుతుందని 3ఎఫ్ కంపెనీ నిర్వాహకులు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో వారు బుధవారం పర్యటించి రైతులకు పామాయిల్ సాగుపై అవగాహన కల్పించారు. పామాయిల్ సాగుకు కేంద్రప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నన్ద సీఈవో ఆశిష్, జనరల్ మేనేజర్ విజయ్ ప్రసాద్, జోనల్ అధికారి మురళి తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు (ఆంధ్రజ్యోతి): మండలం లోని నీరువాయి ఆయిల్‌పాం నర్సరీ ఆవర ణలో ఆ పంటపై 3ఎఫ్ కంపెనీ సీఈవో ఆశిష్ అవగాహన కల్పించారు. హెక్టార్‌కి 29 వేల విలువైన 143 మొక్కలను వంద శాతం రాయితీతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్‌నాయుడు, మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, ఏటీఎం వెంకటమురళి, కిలారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మా గ్రామంలో క్వారీ వద్దు


తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న బ్రాహ్మణపల్లివాసులు

కేవీబీపురం, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): తమ గ్రామంలో క్వారీ వద్దని మండలంలోని బ్రాహ్మణపల్లివాసులు బుధవారం తహసీల్దార్ రోశయ్యకు అర్జీలు ఇచ్చారు. సర్వే నెం.35లో ప్రభుత్వ భూమిలో బ్లూస్టార్ పేరిట క్వారీకి యాజమాన్యం భూమి పూజ నిర్వహించిందన్నారు. గతంలో విజేత కంపెనీ ఆధ్వర్యంలో నడిచిన క్వారీపై కలెక్టరుకు ఫిర్యాదు చేసి మూయించి వేశామన్నారు. అయితే కొత్త కంపెనీకి క్వారీ కేటాయించడం భావ్యం కాదన్నారు. స్పందించిన తహసీల్దార్ దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం


ప్రమాణ స్వీకారం చేస్తున్న ప్రకాష్‌నాయుడు

కేవీబీపురం, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): రైతుల అభివృద్ధే తమ ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ అధ్యక్షుడు అమాస రాజశేఖర్‌రెడ్డి చెప్పారు. బుధవారం కేవీబీపురం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్‌నాయుడు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి మాట్లాడుతూ... కలసికట్టుగా ఉంటే అన్నింటినీ సాధించవచ్చన్నారు. అనంతరం ప్రకాష్‌నాయుడు, డైరెక్టర్లు రమణయ్య, వెంకటేశ్వర్లుతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హేమలత, టీడీపీ జిల్లా అధ్యక్షుడు నరసింహయాదవ్, ఫైనాన్సు డైరెక్టర్ చందన స్రవంతి, టీడీపీ మండల అధ్యక్షుడు రామాంజులు నాయుడు, బీజేపీ మండల అధ్యక్షుడు బాబుయాదవ్, జనసేన మండల అధ్యక్షుడు థామస్, గోపినాథరెడ్డి, లక్ష్మీపతిరాజు, వెంకటకృష్ణయ్య, సురేష్‌చౌదరి, ప్రకాష్, వెంకటేశ్వర్లు, సురేష్‌రెడ్డి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ ఆరోగ్యంతోనే కుటుంబ సౌఖ్యం


ఎంపేడు పీహెచ్‌సీలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటేనే వారి కుటుంబాలు సౌఖ్యంగా సాగుతాయని ప్రభుత్వ వైద్యాధికారులు చెప్పారు. స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించారు. సందర్భంగా శ్రీకాళహస్తి మండలం లోని ఎంపేడు పీహెచ్‌సీ వైద్యాధి కారి సుధీర్ మాట్లాడుతూ... మహిళల ఆరోగ్యం ఎంతో కీలకమన్నారు. నిత్య జీవితంలో మానసిక, శారీరక ఒత్తిడి మహిళలపై అధికంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక పథకాన్ని రూపకల్పన చేసిందన్నారు. ఇందులో భాగంగా మహిళలకు అన్ని రకాల ప్రత్యేక వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తామన్నారు. కాల్షియం లోపం, రక్తహీనత వంటి సమస్యలను ఆరంభం లోనే సులభంగా అరికట్టడం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించవచ్చని వివరించారు. మంచి ఆరోగ్యానికి పోషకాలు అందించే కూరగాయలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే తొట్టంబేడు పీహెచ్‌సీ వైద్యాధికారి లహరి ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.

బుచ్చినాయుడుకండ్రిగ (ఆంధ్రజ్యోతి): మహిళల్లో అసంక్రమిత వ్యాధులను గుర్తించడం కోసం స్క్రీనింగ్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్టు బీఎన్‌కండ్రిగ పీహెచ్‌సీ వైద్యాధికారి మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంపై వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు మహిళలకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో మండలంలోని 14 సచివాలయాల్లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో వెంకటేశ్వర్లు, టీడీపీ మండల అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, నాయకులు ఉషారాణి, సుబ్బారావు పాల్గొన్నారు.

నారాయణవనం (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం, కుటుంబ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుందని నారాయనవనం పీహెచ్‌సీ వైద్యుడు దర్శిత్‌రాజ్ పేర్కొన్నారు. బుధవారం పీహెచ్‌సీలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ రాగసుధ, డిప్యూటీ ఎంపీడీవో వీనయ్య, సీహెచ్‌వో హరినాథ్, సూపర్‌వైజర్ యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్లకు ముక్కంటి ప్రసాదాలు


మహేష్‌రెడ్డికి ముక్కంటి ప్రసాదాలు అందిస్తున్న విజయ్ కుమార్

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి, ఏర్పేడు మండలాల్లో సింగిల్ విండో చైర్మన్లుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి శ్రీకాళహస్తి టీడీపీ పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్ ముక్కంటి ప్రసాదాలను అందజేశారు. ఏర్పేడు సింగల్ విండో చైర్మన్‌గా మహేష్‌రెడ్డి, శ్రీకాళహస్తి సింగిల్ విండో చైర్మన్‌గా బత్తిరెడ్డి ప్రమాణ స్వీకరణ చేసిన విషయం తెలిసిందే. బుధవారం విజయ్‌కుమార్ వారిద్దరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ముక్కంటి ఆలయ శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ కోశాధికారి కంఠా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కుల గురువు అనుగ్రహ భాషణం

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): వైశ్యులు కుల గురువుగా ఆరాధించే వారణాసికి చెందిన వామనాశ్రమ మహాస్వామి అనుగ్రహ భాషణం చేశారు. ముందుగా ఆయన జ్ఞాన ప్రసూనాంబా సమేత శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని బుధవారం దర్శించుకున్నారు. స్థానిక వైశ్య సామాజిక పెద్దలు వారి కుల గురువుకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం మహాస్వామి పట్టణంలోని బజారు వీధిలో ఆర్యవైశ్య కులదేవత వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సందర్శించారు. అమ్మవారి దసరా ఉత్సవాల కరపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఇదే వీధిలోని ఆర్యవైశ్య సత్రంలో కుల గురువుగా మహాస్వామి అనుగ్రహ భాషణం చేశారు.

వీధి కుక్కలకు వింత వ్యాధులు

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు వీధి కుక్కలకు వింత వ్యాధులు సోకుతున్నాయి. ఇటీవల కొద్ది రోజులుగా వీధి కుక్కల శరీరంపై గాయాలు ఏర్పడుతున్నాయి. అవి పుండ్లుగా మారి రోజుల తరబడి అలాగే కొనసాగుతున్నాయి. కుక్కలకు శరీరమంతా వెంట్రుకలు ఊడిపోవడం, చర్మవ్యాధులు సోకడం జరుగుతోంది. వీధుల్లో రకరకాల వ్యాధులతో కుక్కలు సంచరిస్తుండడంపై జనం భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

పేదలకు భరోసా సీఎంఆర్ఎఫ్


చెక్కు పంపిణీ చేస్తున్న బృందమ్మ

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): సీఎం సహాయ నిధి పథకం పేదలకు భరోసాగా నిలుస్తోందని ఎమ్మెల్యే సుధీర్ తల్లి బృందమ్మ అన్నారు. తొట్టంబేడు మండల పరిధిలోని 10మందికి రూ.13,65,289 సీఎం సహాయ నిధి చెక్కులను ఆమె పంపిణీ చేశారు. చియ్యవరంలో సుబ్బయ్య, ఏకాంబరం, కాసరం పంచాయతీ గొట్టిపూడిలో రాధిక, పెద్ద సింగమాలలో రవీంద్రారెడ్డి, పూడిలో రామానాయుడు, బోనుపల్లిలో జనార్దన్, కొత్త కండ్రిగలో వెంకటసుబ్బమ్మ తదితరుల ఇళ్లకు వెళ్లి చెక్కులను అందించారు. టీడీపీ నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, కొన్నలి రమేష్, మల్లీశ్వరి, బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో చీఫ్ పాస్‌పోర్ట్ అధికారి



శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): ముక్కంటి ఆలయాన్ని జాతీయ చీఫ్ పాస్‌పోర్ట్ అధికారి కేజే శ్రీనివాస్ బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేద ఆశీర్వాదమిచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఏఈఓ మోహన్, స్థానిక పాస్‌పోర్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భూ పరిహారం కోసం గ్రామసభ

బుచ్చినాయుడుకండ్రిగ, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొత్తపాళెంలో ఏపీఐఐసీకి భూములు ఇచ్చిన వారికి పరిహారం అందించడం కోసం తహసీల్దార్ శ్రీదేవి ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే కొంత మంది రైతులకు పరిహారం అందించామన్నారు. వివాదాల కారణంగా 50 మంది రైతులకు పరిహారం అందలేదన్నారు. రికార్డులను పరిశీలించి త్వరలోనే పరిహారం అందిస్తామన్నారు. వీఆర్వో భాస్కర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


రాజ్ కిరణ్ (ఫైల్ ఫొటో)

శ్రీకాళహస్తి, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. రేణిగుంటకు చెందిన రాజ్ కిరణ్(32) తిరుపతి విమానాశ్రయంలోని సీసీ కెమెరాల పర్యవేక్షణ విభాగంలో పని చేస్తుంటాడు. స్నేహితుడు మధుతో కలిసి సొంత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై బుధవారం శ్రీకాళహస్తి పట్టణానికి వచ్చారు. తిరుగు ప్రయాణంలో పట్టణ శివార్లలోని మిట్టకండ్రిగ వద్ద తిరుపతి రహదారిపై లగేజీఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రాజ్ కిరణ్‌ను స్థానికులు శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా రాజ్ కిరణ్‌కు భార్య, 5 నెలల కొడుకు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లి - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF SURNAME
I,VELAKACHERLA ANANDA REDDY (Old Name) S/o VELAKACHERLA NARASA REDDY. R/o.10/32, Seetharamapuram, RAJAMPETA, ANNAMAYYA Dt. AP-516126. I charged my Surname to VELAGACHARLA ANAND REDDY (New Name) S/o VELAKACHERLA NARASA REDDY. Henceforth I will be known as VELAGACHARLA ANAND REDDY (New Name).
AJT - 1636

CHANGE OF NAME
I, GADUPATI LAVANYA W/o G. Narendra (Old Name), R/at D.No: 9-65/3, Gopalavanam, Srikalahasthi Town, Tirupati Dist, A.P-517644, do hereby declare that I have changed my name to GADUPUTI LAVANYA W/o GADUPUTI NARENDRA (New Name) for all purposes.
AJT - 1637

WANTED
తిరుపతిలోని ప్రముఖ హోటల్‌లో పనిచేయుటకు, సూపర్‌వైజర్లు, క్యాషియర్, స్టాల్‌బాయ్స్, సప్లయర్స్ జొన్నరోటి, ఇడ్లి, దోశ, వడ మాస్టర్లు (ఆడ/మగ) అనుభవం గలవారు కావలెను. 88977 00563, 93913 34785
AJT - 246010

WANTED
తిరుపతి వైకుంఠపురం ఆర్చి దగ్గర ప్రముఖ సెలూన్‌షాపు నందు పనిచేయుటకు కటింగ్ మాస్టర్స్ కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సంప్రదించండి: 95732 80991, 90102 51116.
AJT - 246070

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిజిస్టర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246709

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడీవిటి